నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం | జనవరి 11, 2025 | www.navatelangana.com



ప్రజా వేదికలో అధికారులకు రూ. 87 వేల ఫెనాల్టీలు

- ఫారెస్ట్ అధికారులకు రూ.31 వేలు,
- క్వాలిటీ కంట్రోల్ కు రూ.2.18 లక్షలకు విచారణ

నవతెలంగాణ - నెక్కొండ

నెక్కొండ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అర్ధరాత్రి వరకు సాగిన ప్రజా వేదికలో డీఆర్డీవో కౌసల్యాదేవి తనిఖీలు లోపాలపై అధికారులకు పెనాల్టీలు విధించారు. గత 2023 ఏప్రిల్ నుంచి మార్చి 2024 వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించగా గురువారం అర్ధరాత్రి 12 గంటల వరకు కొనసాగిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో తనిఖీ బృందం నివేదికలపై డీఆర్డీవో నిర్ణయాలు తీసుకున్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఏపీఓతోపాటు మేట్లు, కూలీలకు, ఫారెస్ట్ అధికారులకురూ. 87,728 పెనాల్టీలు విధించారు. కార్యదర్శులకు రూ.5090, ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.20,221, టెక్నికల్ అసిస్టెంట్లకు రూ.4120, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.857, ఈసీకి రూ.500, ఏపీవోకు రూ.3459, మెట్లుతోపాటు కూలీలకు రూ.53481, ఫారెస్ట్ అధికారులకు రూ.31,516 పెనాల్టీలు నిర్వహించగా బంజరుపల్లి గ్రామంలో జరిగిన రూ. 2,18,117 పనిని క్షేత్రస్థాయిలో పరిశీలించి తనిఖీకి క్వాలిటీ కంట్రోల్‌కు ఆదేశించారు. విధులు సక్రమంగా నిర్వహించి బాధ్యతతో రికార్డుల నిర్వహణ చేపట్టాలని నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై వేటు తప్పదని డీఆర్డీవో హెచ్చరించారు.

పంచాయతీ కార్యదర్శుల క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - పర్వతగిరి

జిల్లా ప్రజా పరిషత్ వరంగల్ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల వరంగల్ జిల్లా ఫోరం అధ్యక్షులు గుగులోతు యాకుబ్‌నాయక్ అధ్యక్షతన జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రాంరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, టీఎన్జీవోఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్‌కిషన్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం-2025 క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల సేవలు మరువలేనివని, గ్రామస్థాయి కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారన్నారు. జిల్లా అధ్యక్షులు రామ్‌కిషన్ మాట్లాడుతూ ఉద్యోగ తన వంతు బాధ్యతను నిర్వహిస్తూ సంఘ శ్రేయస్సు కోసం పాటుపడాలన్నారు. ఈకార్యక్రమం లో టీఎన్జీవోఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల వేణు, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం ప్రధాన కార్యదర్శి వెంకట రమణ, అసోసియేట్ అధ్యక్షులు సదానందం, రఫీ, ఎంపీడీవోల సంఘం అధ్యక్షులు రవీందర్, ఎంపీవోల సంఘం అధ్యక్షులు కొమురయ్య, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం కార్యదర్శి దయ్యాల సదానందం, కోశాధికారి పృథ్వీరాజ్, టీఎన్జీవోఎస్ సంయుక్త కార్యదర్శి పాక శ్రీనివాస్‌లు, కోశాధికారి సదానందం, సిటీ ప్రెసిడెంట్ రాజేష్, సంయుక్త కార్యదర్శులు సల్లూరి రఘు, శరత్, రజిత పంచాయతీ కార్యదర్శుల ఫోరం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థుల క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్లబెల్లి

నూతనంగా ఉపాధ్యాయుడిగా నియమితులైన రాజన్‌బాబు అనే ఉపాధ్యాయుడు శుక్రవారం తన మొదటి జీతంతో విద్యార్థుల ఫోటోలతో నూతన సంవత్సర క్యాలెండర్ తయారు చేయించి విద్యార్థులకు అందించడం సంతోషకరమైన విషయమని ఎంపీడీవో నరసింహా మూర్తి అన్నారు. మండలంలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు వారి యొక్క ఫోటోలతో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా క్యాలెండర్లను తయారు చేయించి విద్యార్థులకు అందించారు. మొదటి జీతంతో విద్యార్థులకు వారి ఫోటోలతో క్యాలెండర్‌ను అందివ్వడం చాలా సంతోషంగా ఉందని ఉపాధ్యాయుడు రాజన్‌బాబు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ వసంత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి, మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి, ఆసం చంద్రమౌళి, పంచాయితీ కార్యదర్శులు విష్ణు, సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్మూర్తి, సహోపాధ్యాయులు ఉడుత రాజేందర్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- తహసీల్దార్‌కు ఎస్సార్‌నగర్ వాసుల వినతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎస్సార్ నగర్ లో ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని కాలనీవాసులు వరంగల్ తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శుక్రవారం ఎస్సార్‌నగర్ కాలనీవాసులు వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఎస్సార్ నగర్ కాలనీని 35 సంవత్సరాల క్రితం నిర్మాణం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 2015లో రెండు పడకల ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఇదే క్రమంలో మైసమ్మ గుడి వెనకాల ఎ-6 బ్లాక్ డబుల్ బెడ్ రూమ్ వాటర్ సంపు పక్కనగల 150 గజాల ప్రభుత్వ స్థలాన్ని పల్లకొండ చందు, ఎండి ముక్తార్ అనే వ్యక్తులు ఆక్రమించుకొని అట్టి స్థలంలో మొరం పోశారన్నారు. ఇదే విషయంపై గ్రామస్తులు వారిని అడుగగా మా ఇష్టం మేము ఇలాగే చేస్తాం ఏమి చేసుకుంటారో చేసుకోండని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. కాబట్టి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన చందు, ముక్తర్ లపై చట్టరీత్యా చర్యలు తీసుకొని అట్టి భూమిని కాలనీ ప్రజలకు ఉపయోగపడేవిధంగా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో తాళ్లపల్లి రహేళ, ముడుసు నరసింహ, దామెర కృష్ణ, కేతిరి రాజశేఖర్, అంబాల సత్యం, పసలాది మల్లయ్య, కొత్తకొండ రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

నవతెలంగాణ - పర్వతగిరి

మండలంలోని రోళ్లకల్ లో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గురుస్వామి ప్రతాప్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు మాలధారణ వేసుకున్న భక్తులు తిరుపతిలోని తిరుమల ఏడుకొండల స్వామి కొండ పైకి వెళ్తున్నట్లు ఆయన చెప్పారు.

ప్రయాణంలో జాగ్రత్తలు తీసుకోవాలి

శబరిమలకు వెళ్తున్న స్వాములను కలిసిన మేరుగు

నవతెలంగాణ-కాశిబుగ్గ



శివనగర్, ఖిలావరంగల్ ప్రాంతాల నుండి ఇరుముడితో శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములను శుక్రవారం 35వ డివిజన్ ఇండిపెండెంట్ కాంటెస్టెడ్ అభ్యర్థి మేరుగు అశోక్ కలిశారు. ఈసందర్భంగా ఇరుముడి ఎత్తుకున్న గురుస్వామిని శాలువాతో సత్కరించారు. అనంతరం మేరుగు అశోక్ మాట్లాడుతూ శబరిమల వెళ్తున్న అయ్యప్ప స్వాములు ప్రయాణంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శివనగర్ తో పాటు వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలపై అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో శివనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గడ్డం రవి, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేణిగుంట్ల శివ, దళిత సంఘం నాయకులు, అయ్యప్ప స్వాములు సంఘీ ఎలేందర్, రాజేందర్, అంకతి అఖిల్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శరీరక, మానసిక ఉల్లాసం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి
- మండల కేంద్రంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-రాయపర్తి

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయమని, క్రీడలతో శరీరక మానసిక ఉల్లాసం అందుతుందని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పోటీలను ప్రారంభించారు. తదుపరి స్థానిక విద్యార్థులతో ముచ్చటించి వారి బాగోగులు తెలుసుకున్నారు. పాఠశాలకు అవసరమైన పనుల గురించి తెలుసుకొని అతి త్వరలో విద్యార్థులకు కంప్యూటర్లు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్నేహపూరిత వాతావరణంలో క్రీడలు నిర్వహించుకోవాలని హితబోధ చేశారు. గ్రామీణ ప్రాంత యువత ప్రతిభకు మారుపేరుగా నిలుస్తుంటారని తెలిపారు. ఇలాంటి క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. ఈకార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు బొమ్మెర



కళ్యాణ్‌గౌడ్, ఎనగందుల సంతోష్, శివరాజు, రాజశేఖర్, ఉమేష్, నగేష్, రాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హామ్యానాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, అఫ్రోజ్ ఖాన్, పెండ్లి మహేందర్ రేడ్డి, వల్లపు కుమార్, చిర్ర మల్లయ్య, మచ్చ నిల్లయ్య, పుల్లూరు దామోదర్ రెడ్డి, మచ్చ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీదూడల మల్లిఖార్జున స్వామి దేవస్థానం జాతర పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - పర్వతగిరి

హనుమకొండలోని సుబేదారి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మండలంలోని గోపనపల్లి శ్రీదూడల మల్లిఖార్జున స్వామి దేవస్థానం జాతర పోస్టర్‌ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు వెంకటరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్‌రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్, దేవస్థానం చైర్మన్ బెల్లం రాధిక రాజులతోపాటు పాలకవర్గం సభ్యులు గోపనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాషా, మాజీ సర్పంచ్ అశోక్, చందు, గోపనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- **క్యాలెండర్ ఆవిష్కరణ**

మండలంలోని గోపనపల్లి శ్రీదూడల మల్లికార్జున స్వామి దేవస్థానం వారి 2025 సంవత్సరం క్యాలెండర్, స్టిక్కర్స్‌ను దాతలు కూచన శ్రీనివాస్, కుడికాల సత్యనారాయణ, శ్రీరాములు, సహకారంతో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఈఆర్ నాగరాజు చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.

బోనస్ ఎగవేతకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

- నెల రోజులుగా రైతులకు అందని బోనస్
- రుణమాఫీ, రైతు భరోసా, బోనస్ పేరిట మోసం
- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ -నర్సంపేట

ధాన్యంపై రైతులకు బోనస్ ఇవ్వకుండా ఎగవేతకు ప్రభుత్వం కుట్ర పన్నుతుందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విలేకరులతో పెద్ది మాట్లాడుతూ రైతులు ధాన్యం విక్రయించి నెల రోజులు కావస్తున్నా బోనస్ ఇవ్వలేదన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 33వేల 958 మంది రైతులకు వ్యవసాయ రూ.85.24 కోట్ల బోనస్ చెల్లించాల్సి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు రుణమాఫీలో మోసం, రైతు భరోసా ఎగవేత, బోనస్ బోగస్‌గా మారిందన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతుల బతుకులు ఆగమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నెల రోజులుగా రైతులు బోనస్ కోసం పడిగాపులు కాస్తున్నా రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి పట్టింపు లేకుండా పోయిందన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కు రాజకీయ కక్షసాదింపు చర్యలు, పేదోళ్ల ఇండ్ల కూల్చివేతలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతులను ఆదుకోవడంలో విఫలమైందన్నారు. యాసంగి పంట కాలం ప్రారంభమై రైతు వ్యవసాయం పనులు చేసుకుంటుంటే వారికి పెట్టుబడి సాయం కింద అందాల్సిన రైతు భరోసా అనేక షరతులు విధించి రేపు మాపు అంటూ ఆలస్యం చేస్తుందన్నారు. మరోవైపు యూరియా కొరత, కరెంటు కోత, రైతుభరోసా, బోనస్ అందక రైతులను గోసపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయి లేకుండా పోయిందని దుయ్యబట్టారు. వెంటనే ఇచ్చిన హామీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా బోనస్ డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులతో ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

వంద శాతం పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలి

- నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

వంద శాతం పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావే శంలో మేయర్ సర్కిళ్లు, వార్డుల వారిగా ఆస్తి, పన్నుల సేకరణ, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పురోగతి పై అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా మేయర్ వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, నివాస గృహాలు వాణిజ్య సంస్థల నుండి వసూలు చేసిన పన్నుల వివరాలు వార్డుల వారిగా అడిగి తెలుసు కున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.114 కోట్ల 44 లక్షల పన్ను వసూలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు కేవలం రూ. 42 కోట్ల 59 లక్షల వసూలు చేసారని, మిగిలిన పన్నుల సేకరణ లక్ష్యాన్ని సాధించుటకు ప్రణాళిక బద్దంగా సమిష్టిగా కృషి చేయాలన్నారు. నిర్లక్ష్యాన్ని వీడి ఎట్టిపరిస్థితుల్లోనూ ఈనెల చివరి నాటికి 60 శాతం పన్నుల సేకరణ జరగేలా అంకితభావంతో కృషి చేయాలన్నారు. అందుకు రోజువారీ, వారం వారిగా లక్ష్యాలను బిల్ కలెకర్లు, వార్డు ఆఫీసర్లు, ఆర్‌ఐలకు కేటాయించి, లక్ష్యాన్ని సాధించేలా ఆర్ఓలు, ఉప కమిషనర్లు, అదనపు కమిషనర్ నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆస్తి పన్నుతో సమాంతరంగా నీటి పన్ను సేకరణపై శ్రద్ధ వహించాలన్నారు. బిల్ కలెక్టర్లు కోరిన మేరకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని,



పన్నుల సేకరణలో టెక్నికల్ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని, పీఓఎస్ మెషిన్లు మరమ్మతులు, మెషీన్లు అన్ని డివిజన్లలో అందుబాటులో ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఐటి మేనేజర్‌ను మేయర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై సమీక్షిస్తూ ఇప్పటి వరకు బల్దియా పరిధిలో 93 శాతం సర్వే పుర్తయిందని, పెండింగ్‌లో ఉన్న డివిజన్లలో లేనివారిని పిలిపించి వివరాలు సేకరించి త్వరితగతిన సర్వే పూర్తి చేయాలని మేయర్ అన్నారు. ఈసమీక్షలో ఆదనవు కమిషనర్ జోనా, ఉప కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, పన్నుల అధికారి శ్రీనివాస్, ఆర్ఓ శ్రీనివాస్, శహజాది బేగం, యూసుఫ్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కుల గణన ప్రకారమే రిజర్వేషన్లను కల్పించాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి కుమారస్వామి

నవతెలంగాణ-నల్లబెల్లి



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కులగణన ప్రకారమే బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కుమారస్వామి మాట్లాడుతూ సకల రంగాలలో బీసీల వాటాను బీసీలకే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సంస్థల్లో 42 శాతం కాకుండా బీసీ కులగణన ప్రకారం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. . రాబోయే రోజుల్లో చట్టసభల్లోనూ, విద్య, ఉద్యోగాలలోను, బడ్జెట్‌లోనూ బీసీల వాటా బీసీలకు ఇవ్వాల్సిందేనన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు గోవర్ధనాచారి మాట్లాడుతూ బీసీలు రాజకీయాల ప్రాతినిధ్యం ద్వారానే హక్కులు సాధించుకుంటారని, కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టడానికి బలమైన బీసీ ఉద్యమం నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ హక్కుల సాధన కోసం గ్రామాల వారీగా బీసీ కమిటీలు పూర్తి చేయాలన్నారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకోవడానికి అడహక్ కమిటీ నిర్మించారు. ఈకమిటీలో కన్వీనర్‌గా చీకటి ప్రకాష్, వైనాల వీరస్వామి, భోగ భద్రయ్య, ఓదెల రవి, కడియాల మనోహర్, మామిండ్ల మోహన్‌రెడ్డి, వీరమల్లు, సురబోయిన రాంబాబు, అశోక్, రాజు, తిరుపతి, కో-కన్వీనర్‌గా భగత్, వంశీ, లింగయ్య, సునీల్, క్రాంతి, సారయ్య, శ్రీహరి, శ్రీనివాస్, తదితరులు కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ - రాయపర్తి



వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని సీజీఆర్ఎఫ్ 1 చైర్మన్ ఎన్‌వీ వేణుగోపాలచారి అన్నారు. శుక్రవారం మండలంలోని మైలారం సబ్ స్టేషన్ ప్రాంగణంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేశారు. విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక సమావేశానికి వివిధ గ్రామాల నుంచి రైతులు హాజరై సమస్యలపై వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయిలో విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కరంట్ సరఫరాలో తరచూ అంతరాయం, హెచ్చు తగ్గులు, మీటర్ సమస్య, ఎక్కువ బిల్లులు, ట్రాన్స్‌ఫార్మర్లలో ఓవర్‌లోడ్‌తో దగ్ధమవడం, బిల్లుల పేరులో మార్పు, స్తంభాల మార్పు, లూజ్‌లైన్లు వంటి సమస్యలపై అధికారులు సకాలంలో స్పందించాలని విద్యుత్ శాఖ సిబ్బందికి తెలిపారు. వీటిని వెంటనే పరిష్కరించకుంటే సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎంతటి అధికారి అయినా ఫోరం ముందు సమానమేనన్నారు. విద్యుత్ మీటరు, కేటగిరీలో మార్పు, ఓవర్‌లోడ్ సమస్యలపై అధికారులు స్పందించకుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో సీజీఆర్ఎఫ్-1 టెక్నికల్ మెంబర్ కె.రమేష్, సీజీఆర్ఎఫ్-1 ఫైనాన్స్ మెంబర్ చరణ్‌దాస్, సీజీఆర్ఎఫ్-1 ఇండిపెండెంట్ మెంబర్ రామారావు, డిఈ భిక్షపతి, ఏఈలు తరుణ్, రవళి, సబ్ ఇంజనీరింగ్ ముజాఫర్, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-రాయపర్తి

యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వారి ప్రేమకు ప్రతిరూపాలుగా ఒక కుమారుడు, కుమార్తె నిలిచారు. కులాంతర వివాహం చేసుకొని అందరికీ ఆదర్శంగా నిలవాల్సిన వ్యక్తి మద్యానికి బానిసై గురువారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ సమాచారం మేరకు మండలంలోని వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన గూబ వెంకటేష్ (30) ఇంటర్ వరకు చదివాడు. చదువు వంట పట్టకపోవడంతో వ్యవసాయం చేసుకుంటున్నాడు. ఇదే క్రమంలో దర్యా తండాకు చెందిన సుజాతతో ప్రేమలో పడ్డాడు. పెద్దలను ఒప్పించి కులాంతర వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె సంతానం కలదు. వ్యవసాయం చేసుకుంటూ బతుకు బండిని లాగిస్తున్న వెంకటేష్ గత కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. దాంతో అప్పులపాలయ్యాడు. ఎందుకు తాగుతున్నావు అప్పులు ఎలా తీరాలి అని అతని భార్య సుజాత గోడును వెల్లబుచ్చుకుంది. దాంతో మనస్థాపానికి గురైన వెంకటేష్ గురువారం రాత్రి ఇంట్లో ఒక గదిలో అందరూ నిద్రిస్తుండగా. పక్క గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య లేచి చూడగా పక్క గదిలో విగతాజీవిగా వేలాడుతున్నాడు. వెంటనే ఆమె చుట్టుపక్క వారిని పిలిచింది మృతదేహాన్ని కిందికి దింపారు. పోస్టుమార్టం నిమిత్తం వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి మృతదేహాన్ని తరలించినట్లు తెలిపారు. మృతుని తండ్రి నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గడ్డి మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-ఖానాపురం

గడ్డి మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని మనుబోతులగడ్డ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై సీహెచ్.రఘుపతి అందించిన వివరాల ప్రకారం అమ్మ అశోక్ (41) వృత్తి రీత్యా వ్యవసాయ కూలీ. శుక్రవారం ఉదయం వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లినట్లు తెలిపారు. సాయంత్రం వరకు రాకపోవడంతో భార్య పొలం వద్దకు వెళ్లి చూడగా గడ్డి మందు సేవించినట్లు గుర్తించి స్థానికుల సహకారంతో నర్సంపేట ఏరియా హాస్పిటల్ తరలించినట్లు తెలిపారు. అనంతరం డాక్టర్లు పరీక్షించి మరణించారని ధృవీకరించినట్లు తెలిపారు. మృతుడు మద్యానికి బానిసై కుటుంబ ఆర్థిక వ్యవస్థ తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు వారు వెల్లడించారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

అతి పెద్ద సొరకాయ..!

ఆశ్చర్యంగా చూస్తున్న ప్రజలు

నవతెలంగాణ-చెన్నారావుపేట



పల్లెటూర్లలో సాదరంగా సొరకాయలు పెరట్లో కాస్తుంటాయి. ఇలా కాచే కాయల పొడవు సాధారణంగా ఉంటాయి. కాని వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామం లోని లింగాల సాయిలు ఇంట్లో సుమారు 4 అడుగుల పొడవైన సొరకాయలు కాశాయి. సాయిలు భార్య సమ్మక్క హైదరాబాద్ లోని తన బంధువుల ఇంటి వద్ద నుండి సొరకాయ విత్తనాలు తీసుకువచ్చి తన ఇంటి ఆవరణలో నాటారు. కాసిన సొరకాయలను రెండు నెలల పాటు సంరక్షించడంతో సుమారు 4 అడుగుల పొడవు పెరిగాయని సాయిలు తెలిపారు. అతి పెద్ద సొరకాయాల విషయం తెలిసి చుట్టు పక్కల జనాలు ఆశ్చర్యపోతున్నారు. అంత పొడవు ఎలా సాధ్యమని అవాక్కవుతున్నారు.

విద్యార్థులకు మండల స్థాయి పరీక్ష పోటీలు

నవతెలంగాణ-పర్వతగిరి



జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా 8,9,10 వ తరగతి విద్యార్థులకు 'భారతజాతికి నా హితవు' పుస్తకంపై మండల స్థాయి పోటీ పరీక్ష ను స్థానిక జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో నిర్వహంచారు. స్వామి రంగనాదానంద ఫౌండేషన్ హైదరాబాద్ రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, మిడ్ టౌన్ వారి సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గురువారం మండలం లోని 10 పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. ప్రతీ పాఠశాల నుంచి ఇందులో ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులకు ఈరోజు ఎగ్జామ్ నిర్వహించగా మొత్తం 47 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో విజేతలను ఎంపిక చేసి జనవరి 26న బహుమతులు అందజేయబడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీఎస్ఎస్ పర్వతగిరి ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు, స్టూడెంట్ కో-ఆర్డినేటర్ మడత భాస్కర్, వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయులు శ్రీ రామకష్ణ సేవా సమితి బాధ్యులు చింతపట్ల సురేందర్‌రావు, చిదురాల వేణుగోపాల్, వాలంటీర్లు బోయినపల్లి ప్రమోద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారాలతోనే ఆర్థిక ప్రగతి

నవతెలంగాణ-పర్వతగిరి



చిరు వ్యాపారాల తోనే ఆర్థిక ప్రగతి పొందవచ్చని కాంగ్రెస్ పార్టీ వడ్లకొండ గ్రామ సీనియర్ నాయకులు అత్తి కుమారస్వామి అన్నారు. గ్రామంలో శుక్రవారం వల్లందాసు రవి హోటల్‌ను ఆయన ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ వల్లందాసు రంగయ్య, వడ్లకొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వల్లందాసు చిన్న రంగయ్య, నాయకులు దాడి సదానందం, వల్లందాసు కుమారస్వామి, నరుకుడు కుమారస్వామి, పెయింటర్ వల్లందాసు రాములు, చెడపాక రాజు, వల్లందాసు చిన్న కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలు మగ్గం వర్క్‌లో రాణించాలి

మండల సమాఖ్య అధ్యక్షురాలు మార్త లావణ్య

నవతెలంగాణ - నెక్కొండ



మహిళా సంఘ సభ్యులు కుటీర పరిశ్రమలోని మగ్గం వర్క్ పనిలో రాణించి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు మార్త లావణ్య అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో శ్రీధరణి స్వచ్ఛంధ సేవా సంస్థ కో-ఆర్డినేటర్ ఈదునూరి రమేష్ అధ్యక్షతన ఎఫ్ఎంఎం సేవా సంస్థ సహకారంతో నెక్కొండ మండల నిరుపేద మహిళలకు మగ్గం వర్క్ పైన ఉచిత శిక్షణ కేంద్ర ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈకార్యమానికి ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ వరంగల్ డైరెక్టర్ సిస్టర్ సహాయ పాల్గొన్నారు. మగ్గం వర్క్ శిక్షణ 45 రోజుల శిక్షణను ప్రతిఒక్కరు కాల వ్యవధిలో ఏకగ్రతతో శ్రద్ధగా నేర్చుకొని అనంతరం ప్రస్తుత కాలంలో మార్కెట్ లో డిమాండ్ ఉన్న మగ్గం వర్క్ పైన స్వయంగ ఉపాధి ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఆత్మగౌరవంతో జీవించాలని, మహిళా సాధికారత సాధించి మిగతా మహిళా లోకానికి ఆదర్శంగా నిలవాలన్నారు. శిక్షణ అనంతరం ప్రతి సభ్యురాలికి సర్టిఫికెట్‌తో పాటు ఉపాధి మార్గాలు చూపుతామన్నారు. ఈకార్యక్రమంలో సేవా సంస్థ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ ఎ.అజయ్ కుమార్, ట్రైనర్ రజిత, ఎస్‌హెచ్‌జీ ప్రతినిధులు నాగజ్యోతి, పూజశ్రీ, కళ్యాణి, మహిళలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
శనివారం | జనవరి 11, 2025 | www.navatelangana.com

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-దామెర



పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలని మాజీవైస్ ఎంపీపీ జాకీర్ అలీ అన్నారు. శుక్రవారం జెడ్పీహెచ్ఎస్ ఊరుగొండ పాఠశాలలో హెచ్ఎం వై.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాకీర్అలీ పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ని ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా మనపాఠశాల విద్యార్థులు బాసర త్రిపుల్ఐటీలో సీట్లు సాధిస్తూ ఉన్నారని ఈ ఏడాది విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలను సాధించాలని ఆయన కోరారు. అనంతరం జాకీర్అలీని హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోగుల సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయ బృందం, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం

- **ఆత్మకూరు ఏఎంసీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి**

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చైర్మన్ బీరం సునంద సుధాకర్రెడ్డి తెలిపారు. శుక్రవారం చైర్మన్ అధ్యక్షతన మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు జరిపారు. ఈ సమావేశంలో మార్కెట్ వైస్చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, పాలకవర్గ సభ్యులు కాడబోయిన రమేష్యాదవ్, పిట్టల రాజేందర్, షేక్ నవీర్, సానబోయిన రవి, దామెర శంకర్, లక్కిడి సుజాత, ముద్రాతి బిక్షపతి, పల్లె దయాకర్, గౌరీ రాజిరెడ్డి, జాడి రాజీవ్గాంధీ, పాడి గణపతిరెడ్డి, సిహెచ్ భాను ప్రకాష్, ఆత్మకూరు సొసైటీ చైర్మన్ జనగం ప్రభాకర్, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ కార్యదర్శి కే సురేఖ సిబ్బంది పాల్గొన్నారు.

గణిత ప్రదర్శన , మ్యాథ్ ల్యాబ్ ప్రారంభోత్సవం




నవతెలంగాణ-నయింనగర్

రామన్ హైస్కూల్స్ సుబేదారి, మడికొండలో గణిత ప్రదర్శన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను వేర్వేరు గణితరీతులు, గణన పద్ధతులు, ప్యాటర్న్ సంఖ్యాశ్రేణులు, పరిణా మాలకు సంబంధించిన మోడల్స్ ద్వారా ఆవిష్కరించారు. విద్యార్థులు గణితపజిల్స్, గేమ్స్ ద్వారా గణితాన్ని సరదాగా నేర్చుకోవడం కోసం ఏర్పాటు చేసిన విభాగం పలువురిని ఆకట్టుకుంది. పాఠశాల కరెస్పాండెంట్ ఆర్.రాజేష్కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు గణితం పట్ల భయాన్ని పోగొట్టడానికి, వారిని వినూత్న పద్ధతులలో ఆలోచింపజేయడానికి ఈ ప్రదర్శన ఏర్పాటుచేశామన్నారు. అనంతరం రామన్ హైస్కూల్ మడికొండ నందు నూతనంగా ఏర్పాటు చేసిన 'మ్యాథ్స్ల్యాబ్'ను ప్రారంభించారు. ప్రిన్సిపాల్ స్రవంతి మాట్లాడుతూ విద్యార్థులలో గణితంపై ఆసక్తి పెంచడం , క్రియాత్మకంగా గణితాన్ని అర్థం చేసుకోవడం లక్ష్యంగా మ్యాథ్ల్యాబ్ విద్యార్థులకి అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ టి. పురుషోత్తం, రామన్ స్కూల్ సుబేదారి ప్రిన్సిపాల్ రజిత, వైస్ ప్రిన్సిపాల్ తౌఫీక్ ఆలం, ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని నార్లాపూర్లో వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారంలో శ్రీ వేంటేశ్వరస్వామి దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు బటర్ శ్రీనివాసా చర్యులు, సముద్రాల రామచార్యులు స్వామివారిని సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి సదానందం, చేరల శ్రీనివాస్, ఓరుగంటి రమేష్, ఓనగని కుమారస్వామి, బైరాగోని శ్రీధర్, గునిగంటి తిరుపతి, ఓనగని చంద్రమొగిలి, వీరాస్వామి, దొరి తిరుపతి, కొమురవెల్లి రమేష్, బండ శ్రీనివాస్, గ్రామ భక్తులు తదితులు పాల్గొన్నారు.

గుడుంబా తరలిస్తున్న వ్యక్తి బైండోవర్

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని సర్వాపూర్కు చెందిన సున్నపు రాజేందర్ గ్రామ శివారులో గుడుంబా తయారుచేసి చుట్టూ పక్కల గ్రామాలకు తరలిస్తున్నారనే సమాచారంతో గురువారం రాత్రి ఎక్సైజ్ ఎస్ఐ సులోచన కానిస్టేబుల్స్తో కలిసి శాయంపేట మండలం గట్లకనపర్తిలో గుడుంబా తరలిస్తున్న రాజేందర్ను పట్టుకుని శుక్రవారం తహసిల్దార్ నాగరాజు ఎదుట సున్నపు రాజేందర్ను బైండ్వర్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేసిన అమ్మిన వారిపై చట్టరీత్యాచర్యలు తీసుకోవడం జరుగుతుందని బైండోవర్ చేసిన అనంతరం మళ్లీ గుడుంబా తయారు చేస్తే జైలు తప్పదన్నారు.

సుమన్కు కాంగ్రెస్తో సంబంధం లేదు

నవతెలంగాణ-హసన్పర్తి

హసన్ పర్తి మండలం వంగపహాడ్ గ్రామానికి చెందిన అరికిల్ల సుమన్కు కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని వంగపహాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నలుబోల రవీందర్ తెలిపారు.శుక్రవారం వంగపహాడ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమన్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు పోలం అనిల్ రెడ్డి, మార్త రవీందర్, 2వ డివిజన్ అధ్యక్షులు రఘు, పాక్స్ చైర్మన్ మేరుగు రాజేష్ గౌడ్, బూత్ కన్వినర్ లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీఏ కార్యాలయంలో ముగ్గుల పోటీ

నవతెలంగాణ-హసన్పర్తి

సంక్రాతి పండుగను పురస్కరించుకొని, రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా హనుమకొండ జిల్లా ఆర్టీఏ కార్యాలయంలో కమీషనర్ పుప్పాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ముగ్గుల పోటీలో పలువురు మహిళలు ఉత్సాహంతో పాల్గొని పలు రకాల ముగ్గులతో కార్యాలయంలో పండుగ వాతావరణం చేశారు.ఈ ముగ్గులలో ఒక్కో ముగ్గు ఒక్కొక్క భద్రతా నియమాన్ని చూచించాయి.మద్యం సేవించి వాహనం నడపకూడదు, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, సీటు బెల్ట్ ధరించడం, అతివేగం హానికరం వంటి భద్రతా నియమాలు సూచిస్తూ ముగ్గులు వేశారు. పోటీలోమొదటి, ద్వితీయ,తతీయ బహుమతులు మౌనిక, సంయుక్త, అనితలు అందుకున్నారు. పోటీలోపాల్గొన్న అందరికి కన్సలేషన్ బహుమతులు కమీషనర్ శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు రమేష్ రాథోడ్, వేణుగోపాల్, కిషోర్బాబు, ఏఎంవీఐలు ఉదయ్,శ్రావ్య, రామకృష్ణ, నర్మద, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



స్వయం సహాయక బృందాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- **జిల్లా రెడ్కో మేనేజర్ మహేందర్ రెడ్డి**

నవతెలంగాణ-ధర్మసాగర్



స్వయం సహాయక బృందాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని జిల్లా రెడ్కో మేనేజర్ మహేందర్రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆయన సోలార్ ప్లాంట్ నిర్వహణకై స్థల సేకరణకు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న సోలార్ప్లాంట్ల నిర్వహణకై కలెక్టర్ ఆదేశాల మేరకు సరైన స్థలసేకరణకై మండలంలోని జానకిపూర్ , నారాయణగిరి, ముప్పారం, ధర్మసాగర్, ఎల్కుర్తి, పెద్దపెండ్యాల, ధర్మపురం, ఉనికిచెర్ల గ్రామాల్లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకై కావలసిన భూసేకరణకై జాయింట్ సర్వేను నిర్వహించామన్నారు.

త్వరలోవాటి ఏర్పాట్లు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో కె.అనిల్ కుమార్, సంయుక్తంగా సర్వేను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సర్వేలో డీపీఎం జన్ను ప్రకాష్, దిలీప్, ఏపీఎం అనిత, ఆర్ఐ, సంబంధిత గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద స్ఫూర్తితో ఉన్నత స్థాయికి ఎదగాలి

- **వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్కిశోర్ ఝా**



నవతెలంగాణ-హసన్పర్తి

వివేకానందుని విలువైన సూక్తులు, బోధనల స్ఫూర్తితో వెలుగులు నింపుకొని, విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం 65వ డివిజన్ ఎల్లాపూర్ శివారులోని ఆర్బిట్ పాఠశాలలో స్వామివివేకానంద 162జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పోలీస్ కమిషనర్ తోపాటు ఏసీపీ తిరుమల్, పాఠశాల కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి, జేడీసంస్థ కో-ఆర్డినేటర్ శివప్రసాద్లతో పాటు వివేకానందుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈసందర్భంగా సీపీ అంబర్ కిషోర్ఝా మాట్లాడుతూ వివేకానందుడు ఆధునిక యుగ ఆధ్యాత్మికవేత్తగా కొనియాడారు. సందేశాలస్ఫూర్తితో ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకుంటున్నారని పేర్కొన్నారు. స్వామి ప్రపంచ మతమహాసభలకు హాజరై భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచ నలుమూలలకు విస్తరింప జేశారన్నారు. విద్యార్థులు స్వామి వివేకానంద సందేశాలను పాటిస్తూ , జీవితంలో గొప్పస్థాయికి ఎదగాలని కోరారు. భారతదేశ ప్రతిభను ప్రపంచ నలుమూలల చాటేందుకు వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు.

కాజీపేట ఏసీపీ పుప్పాల తిరుమల్ మాట్లాడుతూ జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, నీతి నిజాయితీలను మరవకూడదన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామకష్ణ సమితి సభ్యుడు సామిత్ర లక్ష్మణ చార్య, పాఠశాల వ్యవస్థాపకురాలు చిట్టి రెడ్డి హారిక భగవాన్రెడ్డి, డి.వాసుదేవరెడ్డి, మధుకర్, కళ్యాణి, సారంగపాణి, వహిదా బేగం, జావిద్ఖాన్, షర్మిల, రంజిత్కుమార్, వెంకటేష్, వినయ్, ఇంద్రాణి, రాజ్ కుమార్, రూపాదేవి, రాహుల్ రానా, శ్రీకాంత్, కృష్ణవేణి, శ్వేత, ప్రశాంత్, శ్వేత, ప్రవళిక, రజిత, రాధిక, నవీన్, సాయి కళ్యాణ్ తదితరులు పాల్గోన్నారు.

మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రజాప్రభుత్వం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతీమాట, ఇచ్చిన ప్రతీహామీ అమలుచేసి తీరుతామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ .నాగరాజు అన్నారు. శుక్రవారం జీడబ్ల్యుఎంసీ 64వ డివిజన్ పరిధిలోని మడికొండ వినాయకనగర్కాలనీలో అంతర్గత సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు స్మార్ట్ సిటీ నిధులు రూ.3.5కోట్ల వ్యయంతో చేపట్టే పనులకు, 44వ డివిజన్ పరిధిలోని భట్టుపల్లిలో జనరల్ నిధులు సుమారు రూ.18 లక్షలతో పద్మశాలీ స్మశాన వాటిక నిర్మాణ అభివృద్ధి పనులకు నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్లలో ప్రతికాలనీలో రోడ్ల నిర్మాణం, సైడ్డ్రైన్ల నిర్మాణ పనులు చేపడుతామని ఎమ్మెల్యే వివరించారు. మంజూరు చేసిన పనులను నిర్ణీత సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా రూ.1.50 కోట్లతో బస్తీ దవాఖాన మంజూరు చేశామన్నారు. మడికొండ డంపింగ్యార్డ్ త్వరలోనే షిఫ్ట్ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి గత లోకసభ ఎన్నికల్లోనే హామీ ఇచ్చారన్నారు.

మడికొండ పెద్దచెరువును సుందరీకరణచేసి వాకింగ్కి అనుగుణంగా తయారు చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధిసంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు అందించామని మళ్లీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను, డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్ని గుర్తు చేశారు. అలాగే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని ఈనెల రైతు భరోసా ఇవ్వనున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని ఇది మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల



ప్రభుత్వం అని ప్రజలందరూ బిఆర్ఎస్, బిజెపి నాయకుల మాయమాటలకు మోసపోకుండా అన్నం పెట్టే కాంగ్రెస్ పార్టీని అక్కున చేర్చుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవాల రాధిక, జలగం అనిత రంజిత్ రావు, డివిజన్ అధ్యక్షులు కుర్ల మోహన్,రాజారపు స్వామి, మెట్టుగుట్ట ఆలయ చైర్మన్ పైడిపాల రఘుచందర్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు నీలం రజిని, బైరీ లింగమూర్తి, తొట్ల రాజు, వస్కుల నాగరాజు, కాంగ్రెస్ నాయకులు గంగుల శ్రీనివాస్రెడ్డి, స్వామి, కాజీపేట మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ స్మశాన వాటిక పనులకు శంకుస్థాపన

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధిలోని భట్టుపల్లిలో జనరల్ నిధులు రూ.18 లక్షలతో పద్మశాలి స్మశాన వాటిక నిర్మాణ అభివృద్ధి పనులకు శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపనచేశారు. అనంతరం మరొక స్మశానవాటికలో సెంటర్ లైటింగ్ ప్రారంభించారు.

ఎన్ఆర్ఐల సహకారంతో దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

ఎన్ఆర్ఐ దాతల సహకారంతో దివ్యాగులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. హన్మకొండలోని నేరెళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో స్పాన్సర్లు వెంటోయిస్ సీఈవో, హన్మకొండ ఎన్ఆర్ఐ సుమన్రెడ్డి కోట, టీటీఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ దివాకర్ జంధ్యం ఎన్ఆర్ఐ సహకారంతో 110 మందికి కృత్రిమ అవయవాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కే.ప్రశాంత్రెడ్డి మాట్లాడుతూ వికలాంగుల అవసరాలను అంచనా వేయడానికి గతంలో నవంబర్లో స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని ఎన్ఆర్ఐ స్పాన్సర్ల సహకారంతో రంగారావు రోటరీ క్లబ్ఆఫ్ ఖమ్మం, రోటరీక్లబ్ ఆఫ్వరంగల్ చేయూతతో ఈ కార్యక్రమం సాధ్యమైందన్నారు.ఈ కార్యక్రమంలో కృత్రిమ అవయవాల పంపిణీతో పాటు, డెంటల్ స్క్రీనింగ్ నిర్వహించారు. రెడ్క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి పంపిణీ శిబిరంలో పాల్గొని వికలాంగులకు వైద్య సలహాలు, సహకారాలు అందించారు. కృత్రిమ అవయవాలను దానం చేయడంలో, వరంగల్ కమ్యూనిటీకి క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహించడంలో తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ కీలక పాత్ర పోషించిందన్నారు. దివాకర్ జంధ్యం సోదరులు డాక్టర్ మధుకర్ జంధ్యం, జంధ్యం కరుణాకర్, పలువురు వాలంటీర్లు ఈ కార్యక్రమం విజయవంతం విశేష కృషి చేశారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాధాకిషన్రెడ్డి, సాయిసందీప్, ఎం.దివాకర్ రెడ్డి, శ్రావణ్ శెట్టి, హరికృష్ణ, జాన్ ప్రశాంత్, చైతన్య, కిరణ్, పి.ప్రశాంత్, బాలాజీ, అర్జున్, దిలీప్, ప్రణయ్, వినయ్, సాయిరాం, నైనిష్, శాస్త్రి, దేవరాజ్, అఖిలేష్, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత పాటిద్దాం ప్రమాదాలు నివారిద్దాం

- **వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ**

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



రోడ్డు భద్రత పాటిద్దాం ప్రమాదాలు నివారిద్దాం అనే నినాదంతో శుక్రవారం తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కాలేజ్ సోమిడి లో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కాలేజీ విద్యార్థులు లకు రోడ్డు సేఫ్టీ గురించి వారు పాటించవలసిన నియమాల గురించి వివరిస్తూ యువత తొందరపాటుతో చేసే తప్పిదాల వలన వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని దేశంలో రోజుకు లక్షలాదిమంది ట్రాఫిక్రూల్స్ పాటించకపోవడం వల్లతమ ప్రాణాలను కోల్పోతున్నారని ప్రతిఒక్కరు రోడ్డుభద్రత పాటించి ప్రమాదల నివారణకు కషి చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు .

ఈ కార్యక్రమంలో కాజీపేట ట్రాఫిక్ సిఐ నాగబాబు, సబ్ ఇన్స్పెక్టర్ రామారావు, తాళ్ల పద్మావతి కాలేజీ కరస్పాండెంట్ వంశీలు మాట్లాడుతూ చిన్న చిన్న పొరపాట్లు వల్ల బైకు నడిపే వాళ్ళు ప్రమాదాల గురై తల్లిదండ్రులకు కడుపుకోత కలిగిస్తున్నారన్నారు.ఈకార్యక్రమంలో డైరెక్టర్ చైతన్య,వైస్ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఏవో మహేందర్ రెడ్డి, అహ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.

డిప్యూటీ కమిషనర్ రవీందర్కు జర్నలిస్టుల శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఎన్జీవోస్కాలనీ



జీడబ్ల్యూఎంసి కాజీపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్ను కాజీపేట కార్యాలయంలో జర్నలిస్టులు టీపీ.రాజు, ప్రశాంత్, వెంకటేష్, రాము, శంకర్లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

రైతులు ఆర్థిక ప్రగతి సాధించాలి

- **పీఏసీఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి**

నవతెలంగాణ-ధర్మసాగర్



రైతులు మండల సహకార సంఘాన్ని సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని పిఏసిఎస్ చైర్మన్, హనంకొండ డి సి సి బి డైరెక్టర్ గుండ్రెడ్డి రాజేశ్వర్రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పీఏసీఎస్ నూతన సంవత్సరం క్యాలెండరు ఆవిష్కరించి మాట్లాడారు. మండల సహకార సంఘం సభ్యులు రైతు సోదరులు ఐక్యతతో ఉండి, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలతో ఎరువులను వినియోగించుకుని అధిక పంటల దిగుబడి ని పొంది ఆర్థికంగా ఎదిగాలన్నారు. ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ వైస్ చైర్మన్ యధా కుమారస్వామి, డైరెక్టర్లు బొడ్డు లెనిన్, పోలుమారి విజయ,బిల్లా అమరేందర్ రెడ్డి,చాడ విజయ వెంకట్రాంరెడ్డి,మాచర్ల కానుకరాజు, మురవత్ బిక్షపతి, మడికంటి రాజయ్య, శామాల రమేష్రెడ్డి, జంగా వీరయ్య, సెక్రటరీ, పింగిలి రాజిరెడ్డి, ఆఫీస్ సిబ్బంది, ఆవుల కుమారస్వామి, బొడ్డు ప్రభుదేవ్, కలకోటి మురళీకష్ణ, పోలుమారి ప్రవీణ్కుమార్, రాజేందర్, మహిరాజు, గుండ్రెడ్డి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గస్థాయి ముగ్గుల పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి ముగ్గుల పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచిన ఎల్కతుర్తి గ్రామ మహిళలు నియోజకవర్గస్థాయి ముగ్గుల పోటీలకు ఎంపికైనట్లు ఎంపీడీవో విజయ్ కుమార్ తెలిపారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ సుజాత, ఎంఎస్ అధ్యక్షురాలు స్వర్ణలత, ఏపీఎం రవీందర్, సీసీలు, వీఓఏ, వీఓలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షులు సుఖినేసంతాజీ, యూత్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ భక్కి ముప్పు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యం వైపు దూసుకెళ్లాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



విద్యార్థులు లక్ష్యం వైపు దూసుకెళ్లి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ప్రముఖ మోటివేటర్ సైకాలజిస్ట్ గంప నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం 55వ డివిజన్ భీమారంలో శివాని బాలుర కళాశాలల వీడ్కోలు పార్టీ నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన నాగేశ్వర్రావు మాట్లాడుతూ నీ గ మ్యం ఎంత ఎత్తులో ఉన్నప్పటికీ దానిని చేరుకునే మార్గం మాత్రం నీ కాళ్ల క్రిందనే మొదలవుతుదని దానికి అనుగుణంగా మననడవడిక మార్చుకుంటూ బంగారు భవిష్యత్తు ఏర్పరచుకోవాలని తెలిపారు. శివాని కళాశాల సెక్రటరీ , కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో బాలుర విద్యార్థులు అన్నిరంగాల్లో ఉన్నత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు జి.సురేందర్రెడ్డి, వి.చంద్రమోహన్, టీ.రాజ్కుమార్, రమేష్, మురళీధర్, ఎస్. సంతోష్ రెడ్డి, వి.సురేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జీపీ భవన నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-దామెర



మండలంలోని దామెర గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను గతనెలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్రెడ్డి భూమి పూజ నిర్వహించగా సంబంధిత గుత్తేదారు శుక్రవారం భవన నిర్మాణానికి పనులు ప్రారంభించారు. సకాలంలో నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంపీఓ రంగాచారి, గ్రామ కార్యదర్శి మనోహర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, దురిశెట్టి బిక్షపతి, సదిరం పోషయ్య, బిల్లా రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ మొద్దు ప్రవీణ్, రాసమల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

న్యూ శాయంపేటలో రైల్వే పై ఓవర్ బ్రిడ్జి

నవతెలంగాణ-నక్కలగుట్ట



రైల్వేఉన్నతాధికారులు 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజుతో శుక్రవారం శాయంపేట రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి గురించి చర్చలు జరిపారు. ఈ చర్చల అనంతరం రాజు మాట్లాడుతూ న్యూ శాయంపేట రైల్వేగేట్ వద్ద ఉన్న ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు నూతన ఫ్లై ఓవర్ బ్రిడ్జి నమూనాను రైల్వే ఉన్నతాధికారులు సిద్ధం చేశారన్నారు. ఇప్పటికే ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉన్నందున డబుల్ బెడ్రూం ఇండ్లు ప్రారంభ మైన తర్వాత మరింత ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుదని త్వరలో బ్రిడ్జి నిర్మాణం చేయాలన్నారు.ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి పూర్తి సహాయ సహకారం ప్రజల తరపున ఉంటుందని పేర్కొన్నారు.

టోల్గేట్ డివైడర్ తొలగింపు

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండల కేంద్రంలోని గత 20 ఏళ్లక్రితం నేషనల్ హైవే అథారిటీ వారు ఏర్పాటుచేసిన, టోల్ గేట్ డివైడర్ తరచు ప్రమాదాలకు చిరునామాగా మారడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాలతో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రమాదాలకు నిలయంగా ఉన్నటువంటి, టోల్గేట్ డివైడర్ను తొలగించడం ప్రజల ప్రాణాలను కాపాడినట్టు అన్నారు. మంత్రి చొరవతో వేగవంతంగా జరుగుతున్న సుందరీకరణపనులతో రాకపోకలకు అంతరాయం కలగకుండా ముస్తాబు కాబోతుందన్నారు. మరికొద్ది రోజుల్లో ఎల్కతుర్తి ముఖచిత్రం రూపురేఖలే మారిపోతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సుఖినే సంతాజీ, సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్, తంగేళ్లపల్లి కొమురయ్య, శ్రీనివాస్, సారయ్య, బత్తిని రవీందర్, రత్నాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

బాలబాలికల హక్కులు కాపాడడం అందరి బాధ్యత

నవతెలంగాణ-దామెర



బాల బాలికల హక్కులు కాపాడటం మన అందరి భాద్యత అని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. శుక్రవారం సర్వోదయ యూత్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు లింగాధారిత వివక్ష, లింగసున్నితత్వంపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో మాట్లాడుతూ బాలబాలికలు వారి లక్ష్యానికి తగిన విధంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ఇబ్బందులు, సమస్యలు ఎదురైనా తల్లి, తండ్రులకు, పాఠశాలలోని ఉపాధ్యాయులకు తెలియజేయాలని కోరారు. ఎంఈఓ రాజేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సర్వోదయ సంస్థ నిర్వహించిన డ్రాయింగ్, వ్యాస రచన, ఉపన్యాస పోటీలలో ప్రతిభ కనబరిచిన, 9మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇం చార్జి హెచ్ఎం నవీన్కుమా ర్, ఉపాధ్యాయులు ఉమ మహేశ్వర్ రావు, సుదర్శనదేవి, రమేష్రెడ్డి, సౌజన్య, రవీందర్,సుధాక్షణ దేవి, వెంకటరెడ్డి,దేవేందర్, రవీందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఛలో హైదరాబాద్ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-హసన్పర్తి

ఫిబ్రవరి 7న జరుగబోయే 'వెయ్యిల గొంతులు -లక్షల డప్పులు ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్పీ జాతీయ నా యకులు ఆరెపల్లి పవన్మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారంమండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆరేపల్లి పవన్ మాదిగ, మేకల రమేష్మాదిగ ఆధ్వర్యంలో హసన్ పర్తి గ్రామ మాదిగ డప్పు కళాకారుల నూతన కమిటీని ఎన్నుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా రెండవసారి గుమ్మడి శ్రీదేవి



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల కేంద్రానికి చెందిన గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా రెండవసారి నియమితులయ్యారు. శుక్రవారం హైదరాబాద్ నగరంలో తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండవసారి జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు అందించడం పట్ల సంతోషం వ్యక్త పరిచారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని క షి చేస్తానని తెలిపారు. తన ఎంపికకు సహకరించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మంత్రివర్యులు శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాశ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నార్కోటిక్ డాగ్ ద్వారా వాహనాల తనిఖీ

- ములుగు ఎస్హెచ్ఓ సీహెచ్ వెంకటేశ్వరరావు



నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని బండారుపల్లి క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం ఉదయం నార్కోటిక్ డాగ్‌తో వాహనాలను తనిఖీలు నిర్వహించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను గుర్తించడం కోసం ఈ తనిఖీలు నిర్వహించినట్టు ఎస్‌హెచ్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ ఎస్సై రామకృష్ణ, పీఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆశావర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి

- తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్(సీఐటీయూ)

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆశావర్కర్లకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం అందించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టుకొండ లక్ష్మి, గౌరవాధ్యక్షులు చెన్నూరు రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆశాలు ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో పీఏకు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడారు. నిత్యవసర సరుకుల ధరల పెరుగుదలతో చాలీచాలని వేతనంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశలకు ఫిక్స్‌డ్ వేతనం అందించి ఉద్యోగ భద్రత కల్పించి పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి



చేసిన ఆశాలకు, ఏఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, వెయిటేజీ మార్కులు నిర్ణయించాలని అన్నారు. గతంలో సమ్మె హామీలు, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు, ఫిబ్రవరి 9 జూలై 30న, డిసెంబర్ 10న ఆరోగ్య శాఖ కమిషనర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేసి ఆశాలకు మట్టి ఖర్చులు రూ.50 వేలు చెల్లించాలన్నారు. ప్రతి ఆదివారం పండుగలకు సెలవులు ఇవ్వాలన్నారు. ఏఎన్సీ, పీఎన్సీ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలని కోరారు. ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు, 6 నెలలు మెడికల్ సెలవులు మంజూరు చేయాల న్నారు. ఆశాలకు పూనమ్ క్లాత్‌తో కూడిన క్వాలిటీ యూనిఫామ్, ఎండాకాలంలో కాటన్ యూనిఫామ్ ఇవ్వాలన్నారు. ఆశాలు చేస్తున్న పారితోషికం లేని పనులన్నిం టినీ రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని కోరారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు క్యాతం విజయ, జిల్లా కోశాధికారి హాయ్ రెడ్డి తిరుమల, మండల అధ్యక్షురాలు పునుగుపాటి కుమారి, జిల్లా ఉపాధ్యక్షురాలు కుంచాల రాధిక,జిల్లా ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి, రమా, జయప్రద, రామ్‌జ్యోతి పాల్గొన్నారు.



రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-గణపురం

రహదారి భద్రత నిబంధనలు పాటించి, ప్రమాదాలను నివారించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే అన్నారు. శుక్రవారం చెల్పూర్‌లోని జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవం కార్యక్రమంలో ఎస్పీ హాజరయ్యారు. ఆర్‌టిఓ కార్యాలయంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం పోస్టర్‌ను అధికారులతో కలిసి ఆవిష్కరించారు.కంటి వైద్య పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. వంద మంది డ్రైవర్లు సద్వినియోగం చేసుకున్నారు. ఎస్పి మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోరారు. నేటి నుంచి ఈనెల 31 వరకు రహదారి భద్రత మాసోత్సవాలు జరుగుతాయని తెలిపారు. రోడ్డు రవాణా శాఖ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో హెవీ డ్రైవర్లకు, పాఠశాల, కళాశాల డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. జిల్లా రవాణాశాఖ అధికారి సంధాని మహమ్మద్, చిట్యాల సిఐ మల్లేష్, ఆర్‌టీఓ ఏవో శ్రీనివాస్, ఆప్తమాలజిస్ట్ రవికుమార్, గణపురం ఎస్ఐ అశోక్, ఎంవీఐలు సుందర్ లాల్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : ఎస్సై శ్రీకాంత్ రెడ్డి

నవతెలంగాణ -తాడ్వాయి

రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మేడారంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వారిని అభినందించారు. ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటుబెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై జగదీశ్వర్‌రెడ్డి, కానిస్టేబుల్ పూజారి రమేష్, మేడారం యూత్, గ్రామస్తులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఫలితాలు సాధనకు దోహదం

జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఆంగ్ల భాషలో అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఎల్టా) వారు ప్రిపేర్ చేసిన ఐ- పాస్ పుస్తకం ఉపయోగపడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ అన్నారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ ఐపాస్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ..... ఈ పుస్తకం విద్యార్థులకు వార్షిక పరీక్షల్లో చాలా ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ఈఎల్ టిఏ జిల్లా అధ్యక్షులు బాలశౌరెడ్డి మాట్లాడుతూ.. 10వ తరగతి విద్యార్థులు ఆంగ్లంలో అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి ఈఎల్‌టిఏ ప్రతి సంవత్సరం ఐ-పాస్ పుస్తకాన్ని అందిస్తుందన్నారు. వార్షిక పరీక్షలకు సన్నద్ధమయ్యే క్రమంలో ఒత్తిడి లేకుండా సన్నద్ధం కావడానికి విద్యార్థులకు ఉచిత అవగాహన తరగతులు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమలో ఎల్టా జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.గిరిధర్, కోశాధికారి గోసుకుల వీరన్న, రాష్ట్ర కార్యదర్శి నవనీత్, ఇంగ్లిష్ బాషోపాధ్యాయులు నరేందర్,అమరేందర్ రెడ్డి, రమేష్, శంకర్ రావు, తదితరులుపాల్గొన్నారు.

అభ్యసనా సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివే విద్యార్థుల వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన రూ.12 వేల విలువచేసే అభ్యసన సామాగ్రిని ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్(ఓఎస్ఏ) ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు వి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు దాత కాట్రగడ్డ సతీష్ మాట్లాడారు. గ్రామీణ విద్యార్థుల ప్రతిభాపాటవాలను వెలికి తీసేందుకు తద్వారా ఉత్తమ ఫలితాలను సాధించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి విద్యార్థులను ప్రోత్సహిస్తామని చెప్పారు.మాజీ ఎంపీసీ పూర్వ విద్యార్థుల సంఘం గౌరవ అధ్యక్షులు సూడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహిం చడానికి పూర్వ విద్యార్థుల సంఘం సిద్ధంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి బొబ్బ క్రాంతికుమార్, ప్రచార కార్యదర్శి రామరాజు, సభ్యులు శ్రీ సమేశ్వరరావు, భిక్షు రాథోడ్ పాల్గొన్నారు.

దుప్పి మాంసం పట్టి వేత

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాముత్తారం



మహాముత్తారం మండలంలోని పెగడపల్లి గ్రామపంచాయతీ పరిధి ఆంజనేయపల్లి గ్రామానికి చెందిన కొర్ర సత్యే ఇంటిలో ఐదు కిలోల దుప్పి మాంసం దొరికింది. పెగడపల్లి ఎఫ్ఆర్వో వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం మేరకు అటవీ జంతువులకు ఉచ్చులు వేసి వాటి మాంసాన్ని విక్రయిస్తున్నాడని తెలిసి ఇంటిని సోదా చేసామన్నారు. అతని ఇంటిలో 5కిలోల దుప్పి మాంసం దొరకడంతో అతన్ని పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ లాయర్ హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి

- కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ ఎండి షరీఫ్
- నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

కాటారం సబ్ డివిజన్ లోని కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, పలిమెల ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని వ్యవసాయ శాఖ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రవేట్ వ్యక్తులు రైతుల నుండి ప్రత్తి కొనుగోలు చేస్తే కటిన తరమైన శిక్షలు తప్పవని కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ ఎండి షరీఫ్ అన్నారు. ఈ నెల 5న నవ తెలంగాణ దినపత్రికలో పత్తి రైతులను నిండా ముంచుతున్న దళారులు అనే కథనానికి ఆయన శుక్రవారం స్పందించి మాట్లాడారు. ప్రయివేట్‌గా రైతుల నుండి పత్తి కొనుగోలు చేసే వ్యక్తులు తప్పనిసరిగా ట్రేడ్ లేసేన్సు తీసుకోవాలని తెలిపారు.లేని యెడల చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.రైతులు ఎట్టి పరిస్టిలలోదళారులకు పత్తి అమ్మకుండా నేరుగా పత్తి మిల్లులలోనే పత్తి అమ్మాలన్నారు. తద్వారా రైతులకు సరైన ధర వస్తుందని విజ్ఞప్తి చేశారు.



తాడిచెర్ల జూనియర్ కళాశాలలో ఎగ్జామ్ సెంటర్ ఏర్పాటు

- మంత్రి శ్రీధర్‌బాబు చిత్ర పటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శాఖ దుద్దిళ్ళ శ్రీదర్‌బాబును అడగగానే మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షిక పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లుగా తాజా మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు తెలిపారు. మంత్రి ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలోపు పరీక్ష కేంద్రం ఏర్పాటు, ప్రధాన రోడ్డు నుంచి జూనియర్ కళాశాల వరకు రూ.30 లక్షలతో సీసీ రోడ్డు,కళాశాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసినందుకు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్టు తెలిపారు. పరీక్ష కేంద్ర ఏర్పాటుకు క షి చేసిన మాజీ ఎంపీపీ మలహల్‌రావు, తమ వినతి మేరకు సంబంధించిన కమిషనర్‌తో మాట్లాడి కేంద్రాన్ని తీసుకొచ్చిన మంత్రి దుద్దిళ్ళ శ్రీదర్‌బాబుకు కృతజ్ఞతలు అని కళాశాల ప్రిన్స్‌పాల్ విజయదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేశారపు చెంద్రయ్య, ఇందారపు చెంద్రయ్య, బొబ్బిలి రాజు గౌడ్,బూడిద రాజా సమ్మయ్య, రాగం రమేష్, మెరుగు రాజయ్య, కటకం మధుసూదన్, మెడ గాని చెంద్రమొగిలి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెరటి కోళ్ల లబ్ధిదారులకు యూనిట్‌ల పంపిణీ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పెరటి కోళ్ల లబ్ధిదారులకు శుక్రవారం 60 యూనిట్ లను ఎంపిడిఓ హుస్సేన్, అర్ఐ సురేందర్ రెడ్డి, ఏపిఎం రవివర్మలు పెరటి కోళ్లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. వెలుగు మండల సమైక్య మొగుళ్ళ పల్లి ఆధ్వర్యంలో మహిళా శక్తి కార్యక్రమాలలో భా గంగా పెరటి కోళ్ల పెంపకానికి లబ్ధిదారులు ఉత్సాహంగా ముందుకురావడం హర్షించదగ్గ విషయమన్నారు. మహిళలు పెరటి కోళ్ళ పెంపకం ద్వారా ఆర్థి కంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు మంజుల, సీసీలు బాబురావు, బత్తిని శ్రీనివాస్, బత్తిని ప్రవీణ్, డిఎంజి లడే తిరుపతి, గ్రామ సంఘాల ప్రతినిధులు వివోఏలు పాల్గొన్నారు.

కాళేశ్వరం ఎస్సైగా థామస్ రెడ్డి

నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వరం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా థామస్‌రెడ్డిని ఉన్నతాధికారులు నియమించారు. ప్రస్తుతం పలిమెల ఎస్సైగా పనిచేస్తున్న థామస్ రెడ్డి కాళేశ్వరం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరిని వదిలిపెట్టలేదని ఆయన పేర్కొన్నారు

కొనసాగుతున్న పారిశుధ్య పనులు

- మినీ మేడారం జాతరకు ప్రత్యేక పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ
- డీపీఓ ఓంటేరు దేవరాజు





నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో ఫిబ్రవరి 12 నుండి 15 వరకు మినీ మేడారం జాతర దృష్ట్యా ముందస్తుగా పారిశుధ్య పనులు ముమ్మరం గా కొనసాగుతున్నాయి. డీపీఓ ఓంటేరు దేవరాజ్ ప్రత్యేక శ్రద్ధతో స్థానిక పంచా యతీ కార్యదర్శి కొర్నేబెల్లి సతీష్ ప్రతిరోజు దగ్గరుండి విధులు నిర్వహిస్తున్నారు. ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం మినీ జాతర కు భక్తులు ముందస్తుగానే అధిక సంఖ్యలో వస్తున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు తరలిరాగా సమయంలో భక్తులకు ఏలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా స్థానిక మంత్రి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీపీఓ మేడారం పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనులను చేపట్టారు. గద్దెల ప్రాంగణం, గద్దెల పరిసరాలు, శివరాంసాగర్‌చెరువు, ఆర్టీసీ బస్టాండ్, మేడారం, రెడ్డిగూడెం, కన్నె పల్లి, ఊరట్టం, నార్లాపురం, కొత్తూరు, పడిగాపురం, చింతల్ క్రాస్ తదితర గ్రా మాల్లో చెత్తాచెదారం తొలగిస్తున్నారు. ప్రజలు వదిలివేసిన వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు, ఆహార పదార్థాలను ట్రాక్టర్లలో ఎత్తి డంపింగ్‌యార్డులకు తరలిస్తున్నారు. మేడారం పరిసర గ్రామాల్లో దుర్వాసన రాకుండా బ్లీచింగ్‌పౌడర్‌ను చల్లుతు న్నారు. గద్దెల వద్ద అపరిశుభ్రంగా ఉన్న ప్రాంగణాన్ని నీటితో కడిగిస్తూ ఈగలు, దోమలు వృద్ధి చెందకుండా పలు రకాల మందులను పిచికారీ చేస్తున్నారు. కాగా మొదట డీపీఓ వనదేవతలను దర్శించుకున్నారు. పూజారులు ఎండోమెంట్ అధి కారులు డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. సమ్మక్క-సారలమ్మ, పగి డిద్దరాజు గోవిందరాజుకు చీర సారె సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు.

చైనా మాంజా విక్రయించవద్దు : ఎస్ఐ కమలాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట



సంక్రాంతి పండుగ సందర్భంగా విక్రయిస్తున్న పతంగుల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా విక్రయించవద్దని, విక్రయించిన, వినియోగిస్తే చర్యలు తప్పవని పస్రా పోలీస్‌స్టేషన్ ఎస్ఐ ఎ కమలాకర్ అన్నారు. శుక్రవా రం మండలంలోని పలు పతంగుల విక్రయ దుకాణాలను సిబ్బందితో కలిసి తని ఖీ చేసి వ్యాపారస్తులకు తగు సూచనలిచ్చారు. పస్రా పోలీస్‌స్టేషన్ పరిధిలో చైనా మాంజాపై నిషేధం విధించారని, ఎవరైనా చైనా మాంజా అమ్మినా, దానితో ఎవరికైనా ప్రమాదం జరిగినా చర్యలు తప్పవన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా చైనా మాంజా ఎక్కువగా విక్రయించే దుకాణాలపై తనిఖీలు నిర్వహించినట్టు చెప్పారు.చైనా మాంజాను ఉపయోగించి గాలిపటాలు ఎగరవేసే క్రమంలో ఎన్నో పక్షులు సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారని, అదే క్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు ప్రమాదానికి గురైన సందర్భాలు ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో చైనా మాంజా నిషేధం అని తెలిపారు.



రంగాపూర్‌లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం రంగాపూర్ లో శుక్రవారం తాడ్వాయి, కరకగూడెం, ఏటూరు నాగారం, మంగపేట్ నాలుగు మండలాల పరిధిలో అభ్యుదయ యువజన సంఘం రంగాపూర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. మాజీ సర్పంచ్ అశ్విని సూర్యనారాయణ, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఇరుప్ప నాగేశ్వరరావు, పెద్దమనిషి ఎర్రయ్య హాజరై ప్రారంభించారు. మొత్తం నాలుగు టీంల వందమంది క్రీడాకారులు పాల్గొన్నారు. మొదటి బహుమతి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఇర్ప సారయ్య దొర ఆధ్వర్యంలో రూ.16,016, ద్వితీయ బహుమతి రూ.8,016, తృతీయ బహుమతి రూ.4,016 అభ్యుదయ యూత్ అందించినట్లు తెలిపారు. క్రీడలు జాతీయ భావాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగాపూర్ గ్రామ పెద్దలు, అభ్యుదయ సంఘం నేతలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



రూ.18 వేలు ఫిక్స్‌డ్ వేతనం ప్రకటించాలి

నవతెలంగాణ-ములుగు

అందరికీ గ్రామాల్లో అన్నిరకాల ఆరోగ్య సేవలు అందించే ఆశాలకు ఎన్నికల హామీ ప్రకారం వచ్చే బడ్జెట్ సమావేశాల్లో ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ప్రకటించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్, ఆశా జిల్లా అధ్యక్షురాలు రత్నం నీలాదేవి కోరారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు మంత్రులకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ నుండి ర్యాలీగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు ర్యాలీ చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకున్నారు. కాగా మార్గమధ్యలోకి మంత్రి సీతక్క పీఏ విజయ్ కుమార్ రాగా ఆయనకు అక్కడే వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఫిబ్రవరి బడ్జెట్ సమావేశాల్లో ఫిక్స్‌డ్ వేతనం ప్రకటించి, వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. లేదంటే రిలే నిరాహార దీక్షలు చేస్తామని అన్నారు. కనకలక్ష్మి, సుభద్ర, రాధా, సుగుణ, పూర్ణ, కవిత, సుజాత, సహిదా, 200మంది ఆశాలు పాల్గొన్నారు.



వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ - ములుగు

వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలని డీఎంహెచ్ఓ ఎస్ గోపాలరావు తెలిపారు. రాయినిగూడెం పీహెచ్‌సీ పరిధి జంగాలపల్లి గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కేంద్రాన్ని శుక్రవారం సందర్శించి వైద్య సేవలకు వచ్చిన రోగులు, వైద్య సిబ్బందితో మాట్లాడారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, ఆరోగ్య సూత్రాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలను ఆరోగ్యవంతులుగా చేయాలని తెలిపారు. మందులతో పాటు, పోషకాహారం తీసుకోవాలన్నారు.గ్రామంలోని శానిటేషన్ కమిటీ మీటింగ్, అంగన్వాడి సెంటర్‌లో గర్భిణులకు, బాలింతలకు పోషకాహారంపై, తల్లిపాలు, వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్వహించే ఓపి రిజిస్టర్, టీబీ, అసంక్రమిక వ్యాధుల రిజిస్టర్‌ను, మందుల నిల్వల రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డెమో ఇన్‌చార్జి సంపత్, ఆరోగ్య కార్యకర్త రమ, తదితరులు పాల్గొన్నారు.

'రేగా కళ్యాణి'కి సత్కారం

నవతెలంగాణ- ములుగు



మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ మహిళల సభ్యత్వం కార్యక్రమంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన శుభ సందర్భంగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితరావు చేతుల మీదుగా ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి శుక్రవారం సన్మానం పొందారు. అనంతరం రెండవసారి మళ్ళీ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలగా పదవి నియామక పత్రాన్ని అందుకున్నారు. హైదరాబాద్ లో రాష్ట్రంలోని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాల్ల సమావేశాన్ని ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి ములు గు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి హాజరవగా రాష్ట్రంలోనే ములుగు జిల్లా మహిళా మెంబర్షిప్ కార్యక్రమంలో ప్రథమ స్థానంలో నిలిపిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు అభినందనలు తెలిపారు. అదే తరహాలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని తెలిపారు.

పేదల గుడిసెలు కూల్నేందుకు యత్నం...

ప్రతిఘటించి అడ్డుకున్న ఆదివాసీలు

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం మండపాక వద్ద ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న గుడిసె వాసుల గుడిసెలను తొలగించేందుకు తాహసిల్దార్ శ్రీనివాస్‌తో పాటు రెవెన్యూసిబ్బంది, ఎస్సై రాజకుమార్ పోలీసులు సిబ్బందితో శుక్రవారం జేసీబీ లతో గుడిసెల దగ్గర కు వచ్చారు. సంవత్సర కాలంపైబడి నివాసం ఉంటున్న ఆదివాసులు, ఇతర పేదలు వారి ఉమ్మడి అవసరాల కొరకు ఏర్పాటు చేసుకున్న కొమరం భీమ్ కమ్యూనిటీ హల్ తొలగించేదుంకు ప్రయత్నించారు. ఎదురు తిరిగిన ఆదివాసీ మహిళలు జేసీబీలకు అడ్డుపడి మా మీదకెళ్లి వెళ్లి కూల్చండి, మేము తప్పుకోవని ప్రతిఘటించారు. దీంతో అధికారులకు, గుడిసె వాసులకు మధ్య ఘర్షణ జరిగింది. తమ నివాస గుడిసెలను , కమ్యూనిటీ హాలును కూల్చివేయాలని అధికారులు ప్రయత్నిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని మహిళ లంతా భీష్మించుకుకూర్చున్నారు. అయినా కూల్చి తీరుతామని, లేదంటే అందరి పై కేసులు పెడతామని అధికారులు హెచ్చరించినా వినలేదు. జైలు వెళ్లేందుకు తాము సిద్ధమని ఎదురు తిరగడతో అధికారులు చేసేదేమీ లేక వెను దిరిగి వెళ్లిపోయారు.

కాగా సంవత్సరన్నర కాలం నుంచి ఉంటున్న గుడిసెలు ఇప్పుడు ఎలా కులుస్తారని, ఇన్నాళ్ళ నుంచి మేము కనిపించలేదా అని ఆదివాసీలు ప్రశ్నించారు. మా అవసరాల కోసం అందరం కలిసి ఇక్కడ సమావేశం అవడం కోసం, పండగలు శుభకార్యాల కోసం తీసుకున్న స్థలాన్ని శుభ్రం చేసి గుడిసె నిర్మించుకుంటే దీని తొలగించాలని చూడటం సరికాదన్నారు. చివరికి ఐక్యంగా పోరాటం చేసిన ఆదివాసి మహిళలు వాళ్ళ గుడిసెల్ని దక్కించుకున్నారు.



దశాబ్దకాలంగా....

యేటా వచ్చే గోదావరి వరద ముంపు నుండి,అలాగే తరతరాలనుండి ఇళ్లు కట్టుకొనేందుకు ఇంటిజాగా లేక ఉండేందుకు ఇళ్లు లేక ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు ఉమ్మడిగా వుంటూ అనేక ఇబ్బందులకు పడుతున్నారు. ఏ ఒక్క అధికార పార్టీ,అధికారులు, ఇతర రాజకీయ పార్టీలు పట్టించుకున్న పరిస్థితి లేదు. దశాబ్దాల కాలం నుండి వాజేడు మండల ప్రజలు పడుతున్న కష్టాలను సీపీఐ(ఎం) గుర్తించి, మండల కేంద్రంలో ముంపు ప్రభావం లేని గుట్ట ప్రాంతంలో ప్రభుత్వ భూమిని గుర్తించింది. మండలంలో ఆదివాసులు, దళిత, ఇతర బలహీన వర్గాల పేద ప్రజలను సమీకరించి గుడిసెలు వేయించింది. సంవత్సర కాలంపైబడి పోరాటం చేస్తున్న వారికి సీపీఐ(ఎం) నాయకులు నిలబడ్డారు. అది ఓర్వలేని అధికార పార్టీ, ఇతర రాజకీయ పార్టీల నాయకులు, రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తెస్తూ దాడికి పురిగొల్పడం సిగ్గు చేటని ఆదివాసీలు పేర్కొన్నారు. పేదల పక్షాన నిలుస్తున్న వారిపై దాడులు చేస్తే సరైన సమయంలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలుగా ఇందిర

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ మండలం ఓబుల్ కేశవాపూర్ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ బడికే ఇందిరా రెండవసారి కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆమె శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్అధ్యక్షురాలు సునీతారావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరా మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలాంబ, రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు, జిల్లా పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జీ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ నీలం పద్మ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో పదవిని ఇచ్చిన నాయకులు, కార్యకర్తల ఆశయం మేరకు పార్టీ అభివృద్ధికి, గెలుపుకు కృషి చేస్తానని ఆమె చెప్పారు. అలాగే మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన వంగాల కళ్యాణి, శ్రీలతరెడ్డిలకు సునీతారావు నియామక పత్రాలను అందజేశారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్లబ్ అధ్యక్షుడు గాదె నర్సింహులు ఆధ్వర్యంలో శుక్రవారం 10 వ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, డిక్షనరీలు పంపిణీని చేశారు. పాఠశాలప్రధానోపాధ్యాయులు వలబోజు కృష్ణమూర్తి అధ్యక్షతన లయన్ సభ్యులను అభినదించారు. ఈ కార్యక్రమానికి లయన్ డిస్ట్రిక్ట్ జీఎస్టీ కో-ఆర్డినేటర్ రేగూరి వెంకటరమణరెడ్డి, పూర్వరీజియన్ చైర్మన్ ఏనుగు నర్సిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులు క్రమశిక్షణతో చక్కటి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోని చదవాలని, తలవంచుకోని వారు చదివే చదువు వారిని తల ఎత్తుకొని జీవించే విధంగా తయారు చేస్తుందని, వారిబంగారు భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. ఎక్కువ సంఖ్యలో 10/10 జీపీఏ సాధించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ రంగరాజు ప్రవీణ్‌కుమార్, పూర్వ రీజియన్ చైర్మన్ శ్రీరామ్ శ్రీనివాస్, హన్మకొండ సభ్యులు పి.శ్రీనివాసరావు, మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, కనకయ్య అఫ్సర్, అనిత, మంజుల, సుమలత, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ క్రీడల నిర్వహణకు రూ.40 వేల విరాళం

నవతెలంగాణ-లింగాలఘణపురం



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని లింగాలఘణపురం, వనపర్తి గ్రామాల్లో నిర్వహించే క్రికెట్ క్రీడోత్సవాల నిర్వహణకు మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి రూ.40వేల విరాళం అందించారు. వనపర్తి, మండల కేంద్ర యువత విజ్ఞప్తి మేరకు ఒక్కొక్క గ్రామానికి రూ.20వేల చొప్పున శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో వంచ ఉపేందర్ రెడ్డి, కామిడీ శ్రీనివాస్‌రెడ్డి, యార సాగర్, కామిడీ మనోజ్, పప్పు అభిలాష్‌రెడ్డి, యార సందీప్, కొడే మధు, కామిడి సంగీత్, గవ్వల జంపి, రావుల సుమంత్, దాసరి కిషోర్, బోయిని కృష్ణ, కస్తూరి కౌశిక్, సంపత్, గడ్డం శివ తదితరులు ఉన్నారు.

రాష్ట్ర సైన్స్ ఫెయిర్‌లో బాలయేసుకు రెండవ స్థానం

నవతెలంగాణ-దేవరుప్పుల



52వ రాష్ట్ర స్థాయి బాలవైజ్ఞానిక ప్రదర్శన 2024 సైన్స్‌ఫెస్టివల్‌లో మండల కేంద్రానికి చెందిన బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర రెండవస్థానం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం శుక్రవారం విద్యార్థిని అటికట్టె స్నిగ్ధను శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు ఉపాధ్యాయులు మదన్మోహన్, మాధవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-కొడకండ్ల



మండల కేంద్రానికి చెందిన గోధుమల మహేష్ అనారోగ్యంతో మృతి చెందగా తోటిమిత్రులు ఆ కుటుంబానికి 25 కిలోల బియ్యం ఐదులీటర్ల పామాయిల్ ను ఆకుటుంబానికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు పాల్గొన్నారు.

దురుసుగా ప్రవర్తించిన వ్యక్తికి జైలుశిక్ష

నవతెలంగాణ-లింగాలఘణపురం

మద్యం సేవించి వాహనం నడుపుతూ, పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తికి కోర్టు రూ.1500లు జరిమానా, మూడు రోజుల జైలుశిక్ష విధించినట్లు ఎస్ఐ శ్రవణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని కుందారం క్రాస్ వద్ద పోలీస్‌వారు గురువారం రాత్రి సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న సందర్భంలో టాటా ఇండికా వెహికల్‌లో వచ్చిన చంద్రబాబు అనే వ్యక్తి పోలీసులకు సహకరించకుండా చాలా దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకం కలిగించాడు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో అతనికి148గా రీడింగ్ రావడంతో జడ్జి ముందు ప్రవేశపెట్టగా చంద్రబాబుకు జరిమానా, జైలు శిక్ష విధించారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించినా, మద్యం సేవించి వాహనాన్ని నడుపుతున్న సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కి సహకరించకున్నా చట్టపరమైన చర్య తీసుకోవడం జరుగుతుంది.

13న జఫరగడ్‌లో ముగ్గుల, క్రికెట్ పోటీలు

నవతెలంగాణ-జఫర్‌గడ్

సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈనెల 13న మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో ముగ్గుల పోటీలు, మండలస్థాయి క్రికెట్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బజ్జూరి మణికాంత్ తెలిపారు. ముగ్గుల పోటీలకు వచ్చేవారు ఎవరి రంగులు వారే తెచ్చుకోవాలని విజేతలకు మొదటి బహుమతి రూ.3016లు, రెండో బహుమతి రూ.2016లు, మూడవ బహుమతి రూ.1016లు అందించనున్నట్లు వివరించారు. బజ్జూరి అశోక్ జ్ఞాపకార్థం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మొదటి బహుమతి రూ.15,116లు, రెండవ బహుమతి రూ.10,116లు అందించనున్నట్లు తెలియజేశారు. క్రీడాకారులు తన టీమ్‌లను 9618475112లో సంప్రదించి నమోదుచేసుకోవాలన్నారు.

నేడు ఆలేటి ఎల్లవ్వ జాతర వేలం పాట

నవతెలంగాణ-పాలకుర్తి

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 15న జరిగే పాలేటి ఎల్లవ్వ జాతరను పురస్కరించుకొని జాతరలో కొబ్బరికాయల విక్రయం, పూజా సామాగ్రి, లడ్డు పులిహోర, అమ్మవారి ప్రత్యేక దర్శనం, షాపులు, వాహనాల పార్కింగ్ ల కోసం నేడు శనివారం వేలం పట నిర్వహిస్తున్నట్లు బొమ్మెర తాజా మాజీ సర్పంచ్ జలగం నాగభూషణం శుక్రవారం తెలిపారు. వేలం పటలో పాల్గొనేవారు 5000 రూపాయలు డిపాజిట్ చేయాలని కోరారు. ఉదయం 11 గంటల వరకు 5000 రూపాయలు చెల్లించి బమ్మెర గ్రామపంచాయతీ ఆవరణలో జరిగే వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు.

బచ్చన్నపేటలో గ్రామస్తుల ధర్నా

నవతెలంగాణ-బచ్చన్నపేట

గ్రామ పంచాయతీ స్థలాన్ని అధికారులు కాపాడాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో శుక్రవారం గ్రామస్తులు ధర్నా చేశారు. గ్రామ పంచాయతీ ఆధీనంలో ఉన్న సర్వే నెంబర్ 589/ఏ లోని 3 ఎకరాల స్థలంపై కొందరు కావాలని రాద్ధాంతం చేస్తూ ఫిర్యాదులు చేస్తున్నారని ఆ స్థలాన్ని ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి మాత్రమే ఉపయోగించాలని డిమాండ్ చేశారు. గ్రామ ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండే విధంగా పీహెచ్‌సీని నిర్మించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నల్లగొని పుష్ప బాలచందర్‌గౌడ్, వడ్డేపల్లిమల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, గుర్రపు బాలరాజు, గోలి బుచ్చిరాజు, చిమ్ముల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జాతీయస్థాయి జానపద నృత్యంలో వావిలాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-పాలకుర్తి



జాతీయస్థాయి జానపద నత్యంలో మండలంలోని వావిలాల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. 2024 నవంబర్‌లో రాష్ట్రవిద్య పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన జానపద తృత్యం పోటీల్లో జనగామ జిల్లా నుండి వావిలాల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభను కనబరిచి మొదటి బహుమతిని గెలుచుకున్నారని ఎంఈవో పోతుగంటి నర్సయ్య తెలిపారు. జాతీయస్థాయిలో జానపద నృత్యం పోటీలలో ప్రతిభను కనబరిచిన వావిలాల విద్యార్థులను, జానపద నత్య పోటీల కోచ్ కవితను ఎస్ ఎస్ సి ఆర్ టి డైరెక్టర్ జి.రమేష్, జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రమేష్, మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ లు అభినందించారు.

జానపద నత్య పోటీలతో పాటు విద్యలు ప్రతిభను కనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. జానపద నత్య పోటీల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎన్‌హెచ్ రింగ్‌రోడ్డు వద్ద అండర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలో బాణాపురం ఐదో వార్డు ఎన్‌హెచ్‌రింగ్ రోడ్డు వద్ద రోడ్డు అండర్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. జనగామ సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కనకా రెడ్డి మాట్లాడుతూ ఎల్లముల సిద్దంకి, పెదరాంచర్ల, పోసన్నపేట, సిద్దిపేట- హైదరాబాద్ రోడ్లను కలుపుతూ ఉన్నటువంటి రోడ్డును బ్లాక్ చేయకుండా అండర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలన్నారు. అండర్ బ్రిడ్జిని నిర్మించకపోతే ఏసీరెడ్డి నగర్, బాణాపురం, ఇందిరమ్మ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్, ఆర్అండ్‌బీ ఈఈలు స్పందించి అండర్‌బ్రిడ్జిని ఏర్పాటు చేసి సహకరించాలన్నారు. లేకపోతే రాబోయేరోజుల్లో పెద్దఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందునాయక్, బోడ నరేందర్, పట్టణ కమిటీ సభ్యులు పందిళ్ల కళ్యాణి, బాల్నే వెంకట మల్లయ్య, కళ్యాణం లింగం, పాము శ్రీకాంత్, బూడిది ప్రశాంత్, మంగ బీరయ్య,శాఖ కార్యదర్శిలు గుండె మల్లేష్, బూడిది అంజమ్మ, చీర రజిత, చింతల శ్రీలత, మునిసిపట్ల జయ, ఏనుగుల కమల, శ్రీపతి మమత, బండ దినేష్, మచ్చ వెంకటేశ్వర్లు, చింత బాబు, అన్నమహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



ఆరు గ్యారంటీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

- ఐద్వా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అహల్య, షబానా



నవతెలంగాణ-జనగామ

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఐదు గ్యారంటీల హామీలను వెంటనే అమలు చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇర్రి అహల్య, ఎండి.షబానాలు డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో బండ రమాదేవి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇర్రి అహల్య, ఎండి.షబానాలు మాట్లాడారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరుగ్యారెంటీలను వెంటనే అమలు చేయాలన్నారు. బస్సుల్లో మాత్రమే మహిళలకు టికెట్లు ఇచ్చారన్నారు. కానీ బస్సుల సంఖ్య పెంచకపోవడంతో మహిళలు బస్సుల్లో ఎక్కువరద్దీగా ఉండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

గృహజ్యోతి, గృహలక్ష్మిపేర్లతో మహిళలకు నెలకు రూ.2500లు ఇస్తామని చెప్పి నేటికీ ఆ ఊసే ఎత్తటం లేదన్నారు. కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, వితంతు, వృద్ధాప్య, వికలాంగుల, ఒంటరి మహిళల పెన్షన్లు ఇస్తామని అప్లికేషన్లు తీసుకొని నేటికీ వాటి ఊసేఎత్తటం లేదన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, గ్యాస్ సబ్సిడీ పూర్తిస్థాయిలో అమలుకావడం లేదని మండిపడ్డారు. రైతులు ఇబ్బంది పడుతున్నారని, నిత్యావసర సరుకులు ధరలు పెరిగి సామాన్యులు, పేద ప్రజలు సరుకులు కొనితినలేని పరిస్థితిలో పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వాలు ధరల్ని అదుపు చేసే పరిస్థితిలో లేవన్నారు. రేషన్ షాపుల ద్వారా 14 రకాల సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగం, ఉపాధి లేక పేదలు మైక్రో ఫైనాన్స్ సంస్థల నుండి అప్పులు తీసుకొని వారంవారం అప్పులు కట్టలేక ఫైనాన్స్ వారి బాధలు భరించలేక మహిళలు యువకులు ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. మైక్రో ఫైనాన్స్ సంస్థలపై ప్రభుత్వం దృష్టిపెట్టి అధిక వడ్డీలు వసూలు చేస్తున్న ఫైనాన్స్ సంస్థలను బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకుల ద్వారా షురిటీ లేకుండా అప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అర్హులైన వారందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చి కేంద్ర ప్రభుత్వం రూ.5లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలన్నారు. బిజెపి ప్రభుత్వం బేటి బచావో బేటి పడావో అని ఇలా సంపైన మాటలు చెప్పి చేతల్లో మాత్రం మహిళల పట్ల ఉన్న చులకన భావంతో చూస్తున్నారన్నారు. మనువాద భావజాలాన్ని వెలగక్కుతున్నారన్నారు.

పార్లమెంటులో అంబేద్కర్ పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు, ప్రియాంక గాంధీ ముఖాన్ని పోల్చుతూ ఢిల్లీలో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బిజెపి నాయకుడు రమేష్ బిదూరి చేసినవ్యాఖ్యలే మహిళలపట్ల మనువాద భావజాలం కలిగిన నీచ బిజెపి సంస్కృతిని తెలియజేస్తుందన్నారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే పార్టీ నుండి బహిష్కరించి మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు పందిళ్ళ కళ్యాణి, చింతల శ్రీలత, ఎర్ర అనిత, మానేపల్లి నిర్మల, మట్టెల శోభ, మమత, టౌన్ మండల కమిటీ సభ్యులు ఎం.జయ, కడారిసుజాత, బి.సునంద, బి.శోభారాణి, అంజమ్మ బేబీ తదితరులు పాల్గొన్నారు.

వల్మీడీ శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

నవతెలంగాణ-పాలకుర్తి

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని వల్మీడీలోగల శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ప్రత్యేకపూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైష్ణవ ఆలయాల్లో ఉత్తర ద్వారా దర్శనం చేసుకుంటే మంచి జరుగుతుందనే ఉద్దేశంతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి వైష్ణవ ఆలయం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉత్తరద్వారాదర్శనంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వార దర్శనం నిర్వహించామన్నారు. వల్మిడి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఆలయంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.





ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపాక సత్యనారాయణ, మారం శ్రీనివాస్, బొమ్మగాని భాస్కర్‌గౌడ్, నీరటి చంద్రయ్య, జలగం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కొమ్మూరి



నవతెలంగాణ-నర్మెట్ట

ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ఎవరు సాటిరారని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గంగ నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పద్మశాలి భవన నిర్మాణంకోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటీ అమలు చేస్తు మండల కేంద్రంలో రూ. 15లక్షల నిధులతో నిర్మించనున్న భవనానికి భూమిపూజ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల కు ఇచ్చిన ప్రతిమాట నిలబెట్టుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజబోయినలక్ష్మినారాయణ, మహిళా అధ్యక్షురాలు దేవుల ప ల్లి భాగ్యలక్ష్మి, భానోత్ బాల్ సింగ్,వాలబోజు శ్రీనివాస్, చేవుల పర్షరాములు యాదవ్, కన్నెబోయిన రామకృష్ణ, ప్రజ్ఞాపురం శ్రీధర్,నూనవత్ రాజుకుమర్, వంగభూ పాల్ రెడ్డి,అనందాస్, భూపాల్ రెడ్డి, నాగరాజు, కొన్నే తిరుపతి, గొట్టే రాజశేఖర్, శివరాత్రి మహేష్, భూక్యా పవన్, తదితరులు పాల్గొన్నారు.

చెరువు నింపేందుకు అన్నదాతల ఆరాటం

నవతెలంగాణ-లింగాలఘణపురం





అశ్వరావుపల్లి కుడికాలువలు ద్వారా గోదావరి జలాలను బుధవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి విడుదల చేసిన సంగతి తెలిసిందే. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన రైతులు ఊరిలో పాత చెరువును నింపేందుకు దేవాదుల కాలువలతో పోరాడుతూ ఆరాటపడుతున్నారు. కుడి కాలువల నుండి ఎల్ 16, ఎల్ 18 కాలువల ద్వారా నీరు తరలించి చెరువు నింపడానికి యత్నిస్తుండగా కాలువలు చెట్లు, చెత్త చెదారంతో నిండి ఉన్నా అధికారులు, ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి కనబడకపోవడంతో రైతులు నడుం బిగించారు. అశ్వరావు పల్లి నుండి విడుదలైన సాగునీరు మన పాత చెరువులోనికి రావడానికి 16ఎల్ కాలువ ద్వారా, 18ఎల్ కాలువల ద్వారా రావలసి ఉండగా గురువారం 16 ఎల్ కాలువలో గల మట్టి, చెట్లు తొలగించడానికి ఎంత ప్రయత్నం చేసినా నీరు రాకపోవడంతో శుక్రవారం కూడా జెసిబి తో ప్రయత్నించినప్పటికీ ,సాగు నీరు సరిపడ రాకపోవడంతో సదరు కాలువ ద్వారా నీరు రావాలంటే హిటాచితో మాత్రమే తీయడానికి రైతులు నిర్ణయించారు. 18ఎల్ ద్వారా సాగునీరు తీసుకొద్దామని జెసిబి తో కాలువను శుభ్రపరుస్తూ తీసుకొని రాగా కట్టు కాలువ వద్ద గతంలో జరిగిన డ్యామేజీ వల్ల నీరు సుమారు 10 ,15 మంది రైతుల పొలాల నుండి రావడం వల్ల తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉంది. నష్టం జరగకుండా సాగునీరు రావాలంటే కట్టు కాలువ వద్ద సుమారు 100 ట్రిప్పుల మట్టి పోసి, మరమ్మత్తు చేస్తేనే వచ్చే అవకాశం ఉంది. పై రెండు పనులు జరగాలంటే సుమారు లక్ష రూపాయల వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. కాంట్రాక్టర్లు ఇట్టి విషయమై ఏమి స్పందించడం లేదు. మన రైతులమే పై ఖర్చులను భరించి కాలువ మరమ్మత్తు పనులు పూర్తి చేసుకుని పాత చెరువును నింపుకుందాం.

అందరూ ఆర్థికంగా, హార్థికంగా, సహకరించి మన పాత చెరువు నింపుకోవడంలో మీ మీ వంతు సహాయ సహకారాలు అందించాలని రైతులు కోరారు.

క్రీడలు, సాంస్కృతిక కళారూపాలను జయప్రదం చేయాలి

- డీవైఎఫ్ఐ, పీఎన్ఎం ప్రజాసంఘాల పిలుపు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా డీవైఎఫ్ఐ, పీఎన్ఎం ప్రజా సంఘాల పిలుపుమేరకు మండలంలోని ఇప్పగూడెంలో నిర్వహించబోయే క్రీడలు, సాంస్కృతిక కళారూపాలను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి గ్రామ కార్యదర్శి లింగనబోయిన శ్రీకాంత్, డీవైఎఫ్ఐ గ్రామ కార్యదర్శి నీరటి సంపత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పగూడెం ఆవాస గ్రామాలైన(అక్క పెళ్లి గూడెం, రంగరాయిగూడెం, కోమటి గూడెం)స్థాయి సంక్రాంతి క్రీడోత్సవాలు ఈనెల 12 ,13 తేదీల్లో కామ్రేడ్ తీగారం నర్సయ్య, కామ్రేడ్ లింగనబోయిన వెంకటయ్య స్మారక సంక్రాంతి క్రీడలు భారత ప్రజాతంత్ర యువజన సమైక్య ప్రజానాట్యమండలి వారి ఆధ్వర్యంలో ఇప్పగూడెం ఉన్నత పాఠశాలలో నిర్వహించబడతాయని తెలిపారు. 14 సంక్రాంతిన కళాకారులచే కోలాటం, గొల్లడోలు, డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలు అట్టహాసంగా జరుగుతాయని క్రీడాకారులు, అభిమానులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆటల పోటీల్లో పాల్గొనాలనుకునేవారు 9948742545, 9963336072 నెంబర్లను సంప్రదించంచాలని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి







నవతెలంగాణ-కొడకండ్ల

సూర్యాపేట-జనగామ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన కొడకండ్ల మండలంలోని చెరువుతండా వద్ద జరిగింది. స్థానిక ఎస్ఐ చింత రాజు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండ లం ఈటూరు గ్రామానికి చెందిన పేరాల వెంకన్న (45) పేరాల జ్యోతి భార్యాభర్తలిద్దరూ మరికొంత మంది బంధువులతో కలిసి క్రూసర్ వాహనంలో కడవెండికి వెళ్లి తిరిగి వస్తుండగా మైదం చెరువు తండా వద్ద ఆగి ఉన్న డీసీఎంను క్రూసర్ అదుపుతప్పి ఢీకొట్టింది. ఈ ఘటనలో పేరాల వెంకన్న, పేరాల జ్యోతిలు అక్కడికక్కడే మృతిచెందగా పేరాల ఉష, పేరాల లక్ష్మి, పేరాల లావణ్య , పేరాల ఉప్పలమ్మ, పేరాల ముత్యాలు, వంగూరి నర్సమ్మలు తీవ్ర గాయాలయ్యాయి వీరిని 108 వాహనంలోజనగామ ఏరియా హాస్పిటల్ తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. మృతుడు వెంకన్న కుమారుడు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

రెడ్డి సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-లింగాలఘణపురం



లింగాల ఘనపురం మండలం రెడ్డి సంఘం ఆధ్వర్యం లో శుక్ర వారం మండల కేంద్రంలో మండలం ఇచ్చిన ప్రధాత రొండ్ల లక్ష్మారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దీప్తి పంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన రెడ్డి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి మల్లారెడ్డి, రెడ్డిసంఘం నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంజిత్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, దుంబాల భాస్కర్ రెడ్డి, వకోధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నర్సిరెడ్డి, వెంకట మల్లారెడ్డి, ఆగారెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బంది కేలండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బచ్చన్నపేట



తెలంగాణ రాష్ట్ర కారోబర్ అండ్ పంచాయతీ సిబ్బంది అసోసియేషన్ ఆధ్వ ర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఎంపీడీవో మల్లికార్జున్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా తహసిల్ కార్యాలయంలో. గ్రామపంచాయతీ కార్యాలయంలో క్యాలెండర్లు అందించారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కాళ్ల ప్రభాకర్, జిల్లా ఇంచార్జ్ తేలు కంటి మురళి, జిల్లా నాయకులు కొమురెల్లి శ్రీనివాస్, గొల్లపల్లి బాబు గౌడ్. ఎంపీడీవో కార్యాలయఉద్యోగులు పంకజ కృష్ణకుమారి, నితిన్, పంచాయతీ కార్యదర్శులు దేవిప్రసాద్, వెంకటాచారి, మోకు కవిత, భరత్ కుమార్, చక్రధర, ప్రవల్లిక, సురేష్, రాజిరెడ్డి భానుచందర్, మండల నాయకులు కొండా లలిత, ముక్క నాగయ్య, దయాకర్, కిష్టయ్య గోపాల్ పాల్గొన్నారు. అదేవిధంగా తహసిల్ కార్యాలయంలో డీటీ ఫణికిషోర్, ఆర్ఐ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ యాకన్న, కాంగ్రెస్ నాయకులు దగ్గర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల విద్యా వనరుల కేంద్రం టీపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ లను శుక్రవారం మండల శాఖ విద్యాధికారి ఇర్రి వెంకట్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వ విద్యారంగాన్ని ఇంకా బలోపేతం చేసి నాణ్యమైన విద్య అందించడానికి ఉపాధ్యాయ సంఘాలు, ప్రజా సంఘాలు మేధావులు, ప్రజలు అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లిఖార్జున్, డిప్యూటీ తహసిల్దార్ ఫణి కిషోర్, కాంప్లెక్స్ హెచ్ఎం బోళ్ల వెంకట్‌రెడ్డి, కొడవటూర్ హెచ్ఎం డి.అరుంధతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు డి. శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు మాత్రమే కాకుండా సామాజిక బాధ్యతగా విద్యారంగ పరిరక్షణ కోసం పని చేస్తుందని అన్నారు. మండల శాఖ అధ్యక్షులు కె.మల్లారెడ్డి మాట్లాడుతూ సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్న మెడికల్ బిల్లులు, జీపిఎఫ్, జీఎల్ఐ, సరెండర్ బిల్లులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. అంకుషావలి, జిల్లా పూర్వ అధ్యక్షులు బి.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్, టీచర్లు డి.నరసింహారెడ్డి, కష్ణమోహన్, టి యాదగిరి, హనుమంత రావు,గిరీష్, పి.యాదగిరి,ఆర్.బాలరాజ్,రామ్ చంద్రయ్య పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శనివారం జనవరి 11, 2025 www.navatelangana.com



విద్యారంగా బలోపేతానికి యూటీఎఫ్ కృషి

● జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ.రవీందర్‌రెడ్డి


నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడంలో యూటీఎఫ్ విశేష కృషి చేస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ.రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆఫీస్ బేరర్స్ జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి టీఎస్ యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ అధ్యాపక దర్శిని బహుకరించారు. ఈసందర్భంగా డీఈవో నూతన కమిటీని అభినందించి మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగా బలోపేతానికి, కాపాడుకోవడంలో యూటీఎఫ్ కృషి చేస్తుందన్నారు. ఈవిద్యా సంవత్సరం ఎస్సెస్సీలో ఉత్తమ ఫలితాలు సాధించడంలో సమిష్టిగా కృషిచేద్దామన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.మల్లారెడ్డి, ఎ.మురళీకృష్ణ, ఎస్కే.యాకూబ్‌లు పార్లమెంటు ఎన్నికలలో హోమ్ ఓటింగ్ నిర్వర్తించిన వారికి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో విధులు నిర్వర్తించిన వారికి సంపాదిత సెలవులు మంజూరు చేయాలని, దసరా సెలవులలో డీఎస్సీ-2024 నియామకాల్లో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌లో పనిచేసిన, సెలవు దినాలలో ఇంటింటి కుటుంబ సర్వే చేసిన వారికి సీసీఎల్‌లు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.స్వప్న, ఎస్.వెంకటేశ్వర్లు, కోశాధికారి కె.నాగమల్లయ్య కార్యదర్శులు డి.రమేష్, జి.భద్రునాయక్, పి.మంజుల, డి.హుస్సేన్, ఎం.మంజుల, బి.హరినాయక్, మండల బాధ్యులు కె.రాజశేఖర్, ఎం.ప్రవీణ్ కుమార్, ఎస్.శైలజ, బి.హచ్య నాయక్‌లు పాల్గొన్నారు.

పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● సీపీఐ(ఎం) పార్టీ వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు

నవతెలంగాణ-మహబూబాబాద్



సీపీఐ(ఎం) పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు కోరారు. శుక్రవారం 30వ, వారు లోని గుండ్లకుంట కాలనీలో సీపీ ఐ(ఎం) పార్టీ సభ్యులు పార్టీ సభ్యత్వాన్ని సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు, 30 వ వార్డు బాధ్యులు చీపిరి యాకయ్యల సమక్షంలో రెన్యువల్ చేయించుకున్నారు, ఈసందర్భంగా రావుల రాజు, చీపిరి యాకయ్యలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ కట్టడంలో సీపీఐ(ఎం) పార్టీ అగ్రభాగాన ఉంటుందన్నారు, పేదలను సమీకరించి ఈదేశంలో మార్క్సిజం అమలు చేస్తూ కమ్యూనిస్టు రాజ్యం కోసం పోరాడుతుందన్నారు, దేశంలో ఉన్న పేదరికం పోవడం కోసం పేదలను సమీకరించి ఐక్య ఉద్యమాలు చేస్తుందని, సీపీఐ(ఎం) చేస్తున్న ప్రజా పోరాటంలో మీరంతా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ శాఖ కార్యదర్శులు పూల సురేష్, కందుకూరి రాంబాబు, మీసాల స్వరూప, మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాక మౌనిక, కందిపాటి సైదమ్మ మహిళా సంఘం నాయకురాలు తలారి శైలజ, దుడ్డెల సుజాత, పాక చిన్న మౌనిక, చేరాల రాజా, సుర్నపు సుహాసిని, సూర్నపు వీరభద్రం, పూల ఉపేందర్, కొర్ని ఎలేంద్ర, దాసరి శ్రీను, ఎస్కే.మహమ్మద్, చదవాల చంద్రకాంత్, పాక నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

నేడు పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటుకు నేడు (శనివారం) భూమి పూజ నిర్వహించనున్నట్లు విగ్ర ఆవిష్కరణ కమిటీ అధ్యక్షులు జేరిపోతుల వెంకన్నగౌడ్, ప్రధాన కార్యదర్శి సమ్మెట వెంకన్నగౌడ్, కోశాధికారి బిక్కి వెంకటేశ్వర్లుగౌడ్‌లు తెలిపారు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కురవి గేటు వద్ద శనివారం ఉదయం 9 గంటలకు శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా ఉన్న గౌడకుల ప్రముఖులు, గౌడ కులబాంధవులందరూ తప్పనిసరిగా సకాలంలో కార్యక్రమానికి హాజరయ్యె విజయవంతం చేయాలని కోరారు.

ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ పూర్తి చేయాలి

● మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

నవతెలంగాణ-తొర్రూరు



ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను మార్చి నాటికల్లా వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లో పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ మున్సిపల్ కమిషనర్లకు దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికి మున్సిపాలిటీలో పదివేల ముడు వందల మంది ఎల్ఆర్ఎస్‌కు అప్లై చేసుకున్నారని తెలిపారు. ఇప్పటికి 5000 కంప్లీట్ అయ్యాయని ఇంకా 5,300 అప్లికేషన్స్ ప్రాసెస్ లో ఉన్నాయని మిగతా ఎల్ఆర్ఎస్‌కు అప్లై చేసుకున్న వాళ్లంతా మీరు అప్లై చేసిన డాక్యుమెంట్స్ తో సహా టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్ సెల్ నెంబర్ 70327 96623, టీపీఎస్ అసిస్టెంట్ ఆఫీస్ పనివేళలో సంప్రదించి మీ యొక్క ఎల్ఆర్ఎస్‌ను అప్రూవ్ చేసుకోవాలన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ లేఅవుట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం తాజాగా నియమ నిబంధనలు జారీ చేసిందని, ఈమేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారని, అయితే 2020 ఆగస్టు 26వ తేదీ కంటే ముందు రిజిష్టర్ చేసుకున్న లేఔట్లకు మాత్రమే ఎల్ఆర్ఎస్ వర్తిస్తుందన్నారు. ఇప్పటికీ ఎల్ఆర్ఎస్ పేమెంట్ చేయని వారు ఉంటే తొందరగా పేమెంట్ చేయాలని లేనియెడల మీపై రెండు మూడు రెట్ల అదనపు భారం పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బత్తిని రామ్మూర్తి సస్పెండ్ పకటన అవివేకం



నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని బాలాజీపేట గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బత్తిని రామ్మూర్తిని గత వారం రోజుల క్రితం గ్రామ శాఖ అధ్యక్షులు కోడి శ్రీనివాస్ బత్తిని రామ్మూర్తిని మండల కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ అని తప్పుడు ఆరోపణలు చేయడం అవివేకమని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు ఆరోపణలను సమర్థిస్తూ ప్రకటన ముఖంగా తప్పుడు ఆరోపణలు చేయడం జరిగిందని, దానిని నిరసిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆరోపణలు చేసే అధికారం గ్రామ శాఖ అధ్యక్షుడికి ఎక్కడిదని, దానికి వత్తాసు పలికే హక్కు ముసలయ్యకు లేదని ఏదైనా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు తెలియజేయవలసిన బాధ్యత మండల అధ్యక్షుడికి ఉంటుందన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుమతితో అట్టి వ్యక్తికి షోకాజ్ నోటీసులు ఇచ్చి సదరు వ్యక్తి నుండి వివరణ కోర వలసిన బాధ్యత మండల పార్టీ పై ఉందని, ఆరోపణలు నిజమని తెలిస్తేనే జిల్లా పార్టీ అధ్యక్షులు అనుమతితో సస్పెండ్ చేసే అధికారం మండల పార్టీ అధ్యక్షునికి ఉంటుందని తెలిపారు. ఈసమావేశంలో మాజీ ఎంపీటీసీ సనప సోమేష్, టౌన్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బోలబోయిన వెంకటేశ్వర్లు, కారం భాస్కర్, పూసం రమేష్, చింత ప్రసాద్, పరికిక రాజు, పార్టీ సీనియర్ నాయకులు రావూరి రామచంద్రయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య రవినాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోత్ కిషన్‌నాయక్, బండి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు దూదిమెట్ల మోహన్‌రావు, డైరెక్టర్ లింగయ్య, తోటి అశోక్, బోయిన లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ వీరభద్రం, కాంగ్రెస్ యూత్ నాయకులు ధరావత్ నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-గార్ల:



అతి తక్కువ వేతనంతో విధులు నిర్వహిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా సీఎం దృష్టికి తీసుకువెళ్లాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందు నూరి శ్రీనివాస్ కోరారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఆశ వర్కర్ల యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆశ వర్కర్ల యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆశావర్కర్లకు ఫిబ్రవరి బడ్జెట్‌లో రూ.18 వేలు ఫిక్స్‌డ్ వేతనాలు చెల్లించే విధంగా నిర్ణయం చేయాలని, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆశాల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎం.రమణ, మండల నాయకులు పి.రమాదేవి, నమ్మి, సుజాత, ఉమాదేవి తదితరులు ఉన్నారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ సొతింటి కల నేరవెర్చడమే ప్రభుత్వ లక్ష్యం



● ఎమ్మెల్యే కోరం కనకయ్య
● ఇందిరమ్మ ఇండ్ల మోడల్‌నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-గార్ల:

అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమీపంలో శుక్రవారం రూ.5 లక్షల వ్యయంతో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ ఇంటి నిర్మాణానికి భూమి పూజా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదం కారణంగా రాష్ట్రంలో లక్షల మందికి కనీసం ఉండటానికి నీడ నిల్వ లేకుండా పోయిందని ఘాటుగా విమర్శించారు. ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని దానిలో భాగంగా ఇప్పటికే సర్వేలు సైతం పూర్తయినట్లు చెప్పారు. ఇక్కడ నిర్మాణం చేస్తున్న మోడల్ ఇంటిని పరిశీలించి లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేసుకోవాలని, లేదంటే తమకు ఇష్టం వచ్చే విధంగా ప్రభుత్వం వెసులుబాటు కల్పించబడిందని తెలిపారు.

● కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు స్థానిక రెవెన్యూ కార్యాలయం ప్రాంగణంలో అందజేశారు. ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు రవీందర్, ఎంపీడీవో మంగమ్మ, డిప్యూటి తహశీల్దారు సుధాకర్, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, గార్ల-బయ్యారం సీఐ రవికుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, మాజీ ఎంపీపీ మాళోతు వెంకట్‌లాల్, జిల్లా, మండల నాయకులు గుండా వెంకటరెడ్డి, ఎ.బన్సీలాల్, బి.నాగేశ్వరావు, జి.రాంసింగ్, బి.హతీరాం, బి.సురేష్ తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు పెంచాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు పెంచాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డాక్టర్ జి.మురళీధర్ కోరారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్‌తో కలిసి వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో సాధారణ ప్రసవాలు పెంచాలని, సిజేరియన్ రేట్ తగ్గించాలని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ప్రసవాలు పెంచాలని ఆదేశించారు, అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు చేయాలని, ముఖ్యంగా సీహెచ్‌సీ గూడూరు, గార్లలలో సాధారణ ప్రసవాలు చేయాలని, డివిజన్ల వారీగా హెల్త్ స్టాఫ్ కి అవేర్‌నెస్ కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమములో డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ వెంకట్‌రాములు, ఆర్ఎంవో డాక్టర్ జగదీశ్వర్, మెటర్నల్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్‌రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ కేవీ రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్‌లు రామకృష్ణ, వడ్డెబోయిన శ్రీనివాస్, డీడీఎం సమిత్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అర్హులకు అందేవిధంగా కృషి చేయాలి

● ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి
● పట్టణ ముఖ్య నాయకులతో రివ్యూ

నవతెలంగాణ-తొర్రూరు



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తొర్రూరు మండల, పట్టణ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే విధంగా కృషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. .రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అందరూ సమన్వయంతో పని చేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి అందరికీ అవగాహన కల్పించాలని కోరారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకొని పనిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, జిల్లా నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, వివిధ గ్రామాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళ నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలి

● డీఎస్పీ కృష్ణ కిషోర్

నవతెలంగాణ-తొర్రూరు



చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో పాలుపంచుకొని చేయూతకు సహకరించాలని చైల్డ్ రైడ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా అధ్యక్షుడు దొరికిన కుమారస్వామి కోరారు. శుక్రవారం తొర్రూరు డీఎస్పీ కష్ణ కిషోర్, తొర్రూరు ఎస్సై ఉపేందర్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా డీఎస్పీ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ వాస్తవానికి బాలలే భవిష్యత్ బలమైన సమాజ పునాదులని, దేశ అభ్యున్నతి నిర్మాతలని, సంస్కృతి సంప్రదాయాల వారధులని, అందుకే బాలలను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అభిప్రాయపడ్డారు. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో పూర్తి సహకారాన్ని అందిస్తామని, బాలల భద్రతకై పూర్తిగా కట్టుబడి ఉన్నామని, బాలలకు ఎలాంటి హాని గాని, ఇబ్బంది ఆపద సంభవిస్తే తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న ఫోరంను వారు అభినందించారు.

మెగా హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం





నవతెలంగాణ-బయ్యారం:

మండల పరిధిలోని కొత్తపేట, గంధంపల్లి గ్రామంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ సారథ్యంలో స్థానిక వెనిగళ్ళ జగ్గయ్య ఫంక్షన్ హాల్‌లో మైత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపును ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం హెల్త్ క్యాంపులు నిర్వహించి ఉచితంగా వైద్యం మెడిసిన్ అందించిన మైత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యాన్ని, హెల్త్ క్యాంప్‌ను ఇంత సక్సెస్ ఫుల్ కావడానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ముఖ్యంగా జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్, డాక్టర్ బాలునాయక్‌లను అభినందించారు.

● కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

కొత్తపేట, గంధంపల్లి గ్రామంలో నూతనంగా పెళ్లి చేసుకున్న వారి కుటుంబ సభ్యులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారు. ఈచెక్కుల మంజూరుకు కృషి చేసిన జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

● కాంగ్రెస్‌లో చేరిన ఐఎఫ్‌టీయూ హమాలీ యూనియన్ నాయకులు

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ కమిటీ సభ్యులు ఈసల స్వరూప, పూణెం సైదమ్మ, హమాలి యూనియన్ (ఐఎఫ్‌టీయూ) సంఘం సత్యం మేస్త్రి, దబ్బ శ్రీను, బావసింగ్, శ్రీను, కృష్ణ, ప్రశాంత్, వెంకన్న, భాస్కర్, ఆదినారాయణ తదితరులు యూనియన్ మొత్తాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పార్టీ కండువా సాధరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్‌రెడ్డి, జూలకంటి సీతారాంరెడ్డి, మండల అధ్యక్షుడు ముసలయ్య, మాజీ మండల అధ్యక్షులు వడ్లమూడి సురేష్‌బాబు, అన్నపూర్ణ, ఐఎన్‌టీయూఎస్ మండల అధ్యక్షుడు బొమ్మకంటి రాంబాబు, మండల కార్యదర్శి బరిగెల ఉపేందర్, మాజీ వార్డు మెంబర్ చల్లా సురేష్, రాసమల్ల నాగేశ్వర్‌రావు, చెరుకుపల్లి నరసయ్య, తమ్మిశెట్టి వెంకటపతి, మండ నాగరాజు, పుల్లూరి బాలరాజు, బోడా సాయి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు తగ్గించాలి

● టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్

నవతెలంగాణ-పెద్దవంగర:



ఉద్యోగుల రిటైర్మెంట్ వయసును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించలేకనే అప్పటి ప్రభుత్వం ఈఅనైతిక నిర్ణయం తీసుకుందని విమర్శించారు. ఆనిర్ణయంతో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కోల్పోతారని పేర్కొన్నారు. కేవలం పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించవలసిన గ్రాట్యూటీ, కమ్యూటేషన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, జెడ్పీ జీపీఎఫ్ ఫైనల్ పేమెంట్స్ చెల్లించలేకనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. మార్చి-2024 నుండి రిటైర్ అయినటువంటి ఏఉద్యోగికి, ఉపాధ్యాయులకు చెల్లింపులు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. రిటైర్మెంట్ వయస్సు పెంచడంతో ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీస్తుందని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈఅశాస్త్రీయమైన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని నిరుద్యోగ యువతను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

హాస్టళ్లలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-తొర్రూరు



మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో జిల్లాలోని తొర్రూరు మున్సిపాలిటీలో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ (బాలికలు) ప్రభుత్వ బాలికల ఉన్నత సాంఘిక సంక్షేమ శాఖ (బాలికలు) వసతి గృహం, కాలేజ్, మహాత్మ జ్యోతిరావు పూలే, టీబీసీ డబ్ల్యూఆర్, స్కూల్ (బాయ్స్)లలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాలు , కాలేజిలు పాఠశాలలోని తరగతి గదులను, వంట గదులను, స్టడీ రూమ్, స్టాక్ రిజిష్టర్, విద్యార్థులు, ఉపాధ్యాయుల, హాజరు పట్టికలను సందర్శించి తనిఖీ చేశారు. ప్రభుత్వ మెనూ ప్రకారం ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్‌లను రుచికరంగా ఏర్పాటు చేయాలని సూచించారు. వంటలు సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రంగా ఉండాలని సూచించారు, నాణ్యమైన పదార్థాలతో ఆహారం సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన ప్రదేశాలలో అన్ని వసతి గృహాలను నిత్యం తనిఖీలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులకు ప్రతి సబ్జెక్టులో ప్రతిభ కనబరిచే విధంగా విద్యా బోధనలు అందించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అందించే డైట్ మెనూ ప్రకారం రుచికరమైన వంటకం అందించడం జరుగుతుందని, పరిశుభ్రత పరిరక్షణ పాటించాలని, వసతి గృహాలు, పాఠశాలల పరిసరాల్లో శానిటేషన్ క్రమం తప్పకుండా నిర్వహించాలని, పాఠశాలలు, వసతి గృహాల హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ప్రిన్సిపాల్స్ క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం పిల్లలకు ఆహారం అందించాలని, నిత్యం వైద్య పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థులను గమనిస్తూ ఉండాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఈకార్యక్రమంలో సంబంధిత వార్డెన్లు, ప్రిన్సిపల్, మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్, మేనేజర్ కట్ట స్వామిలు పాల్గొన్నారు.

చైనా మాంజా వినియోగిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-చిన్నగూడూరు



చైనా మాంజాతో గాలిపటాలు ఎగురవేస్తే కఠిన చర్యలు తప్పవని సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇది ప్లాస్టిక్ పదార్థం వినియోగించి చేయడంతో గట్టిగా పదునుగా ఉంటుందని ఆ దారానికి గాజు పొడి పొయ్యడంతో పిల్లలు, మనుషులు, పక్షులను కోసుకుపోవడం వలన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర పర్యావరణ చట్టం 2016 ఉత్తర్వుల ప్రకారం చైనా మాంజాను నిషేధించినట్లు సీఐ తెలిపారు. మాంజాను రవాణా చేసినా, నిల్వ ఉంచినా, గాలిపటాలు ఎగురవేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి చంద్రశేఖర్ ఆజాద్ చేతుల మీదుగా శుక్రవారం డీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో గూడూరు ఉప కోశాధికారి మహమ్మద్ రఫీ, మండల విద్యాశాఖాధికారి రవికుమార్, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదాశివుడు, డీటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గజ్జి మల్లేష్, దూప్ సింగ్, గుంటు శ్రీనివాస్, హరి, శంకర్, లక్ష్మయ్య, నిర్మల, నూనె రాజు, చందా మంగీలాల్, మల్లారెడ్డి, అడపు యాకయ్య, కుమారస్వామి, పోల్ సింగ్, బాలు, సాయిలు, మహి, నాంపల్లి మల్లయ్యలు పాల్గొన్నారు.





సంక్రాంతి ముగ్గులు ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

:కేసముద్రం మండలం కల్వల ఆదర్శ పాఠశాల లో ఎంతో అంగరంగ వైభవంగా పాఠశాల ఆవరణంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. సంక్రాంతి సాంప్రదాయాలు గంగిరెద్దులు ,భోగిమంటలు ,గొబ్బెమ్మలు తో అలంకరించి విద్యార్థుల నత్యాలను తిలకించారు. ఉత్తరాయణం నుంచి దక్షిణాయంలోకి ప్రవేశించి మకర రాశిలోకి రావడంలో సంక్రాంతి పండుగ చాలా గొప్పదని కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ అన్నారు .ఈ కార్యక్రమంలో అమ్మ పాఠశాల చైర్మన్ శిరీష , కే సముద్రం ఎస్సై మురళీధర్, ఉపాధ్యాయులు నరసయ్య, సురేందర్ ,వీరబాబు, దుర్గాప్రసాద్ ,చంద్రశేఖర్, శ్వేత, శ్రీదేవి, ప్రవళిక ,కరుణాసాయి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

తూము సుశీలమ్మకు సీపీఐ(ఎం) నివాళి

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండలం చిల్లం చర్ల గ్రామంలో సీపీ ఐ(ఎం) నాయకులు అమర జీవి తూము మల్లయ్య మాతృమూర్తి సుశీ లమ్మ (75) శుక్రవారం అనా రోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతి పట్ల సీపీ ఐ(ఎం) మండల కమిటీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈసం దర్భంగా తుము సుశీలమ్మ మృత దేహానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అలువాల వీరయ్య నివాళులర్పించారు. ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు దొంతు సోమన్న, పాల్వాయి రామన్న, సోమన బోయిన రాంబాబు, కేతమ్మ గంగాధర రమేష్, పొడుగు గొంటి వెంకన్న, బాణాల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలంలోని కొమిటిపల్లి గ్రామంలో నీలం వెంకన్న ముదిరాజ్ శుక్రవారం హఠాత్తుగా తుదిశ్వాస విడిచారు. వారికి ముగ్గురు కూతుర్లు పెద్ద కూతురు లావణ్య తలకొరివి పెట్టడం గ్రామస్తులకు కన్నీటి పర్యంతం చెందారు. వెంకన్నకు గ్రామస్తులు కన్నీటి వీడ్కోలు పలికారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం జనవరి 11, 2025

మైలారం గుట్టపై అక్రమంగా తరలిస్తున్న మొరంను అరికట్టాలి



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం మైలారం గాంధీనగర్ శివారులో 2014/ 1 205/1 సర్వే నంబర్లలో ఉన్న గుట్టపైనుండి మోరం తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మేసర్స్ ద్వారకసాయి స్టోన్స్ మెటల్ అధినేత చంద్రగిరి శ్రీను శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మైన్స్ అండ్ జియాలజీ అధికారులతో 20 సంవత్సరాల అనుమతి పొందామన్నారు. గుట్ట పైనుండి రాత్రికి రాత్రి బీళ్ళనరేష్ దొంగ చాటుగా ట్రాక్టర్ల ద్వారా కొంతమంది ముఠాగా ఏర్పడి అక్ర మంగా మోరం తరలించి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారన్నారు. మైనింగ్ అధికారులు పర్మిషన్ తీసుకుని ప్రభుత్వా నికి ఫీజు చెల్లిస్తున్నానని అన్నారు. మొరం దొంగచాటుగా అమ్ముకోవడం వల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం రావడం లేదని, తాము ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా మొరం తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కొత్త జీపీల ఏర్పాటుకు కసరత్తు !

దబ్బగట్ట, పాత రుద్రారం ఏర్పాటుకు ప్రతిపాదనలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

గ్రామ పంచాయతీ ఎన్నికలకు కసరత్తు జరుగుతున్న తరణంలో మండలంలో మరో రెండు గ్రామ పంచాయతీల ఏర్పాటుకు కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే కొత్త జీపీల వివరాలు, వాటి పేర్లు, విస్తీర్ణం, వార్డుల సంఖ్య, జనాభా సంఖ్య తదితర వివరాలతో ప్రభుత్వానికి అధికారులు ప్రతిపాదనలు పంపారు. కొత్త జీపీల ఏర్పాటుకు సాధ్యమైనంత త్వరలో ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. మండలంలో మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని దబ్బగట్టు, రుద్రారం గ్రామ పంచాయతీ పరిధిలోని పాత రుద్రారం గ్రామం కొత్త జీపీ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు జిల్లా అధికారుల వద్దకు వెళ్లాయి.

మండలంలో మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని దబ్బగట్టు (రావులపల్లి), రుద్రారం గ్రామ పంచాయతీలోని పాత రుద్రారం గ్రామా లను పునర్విభజన చేసి కొత్త జీపీలు ఏర్పాటు చేయ నున్నారు. దబ్బగట్టులో 444 జనాభా, 07 వార్డు లు, మల్లారం జీపీ నుంచి దబ్బగట్టుకు ఉన్న దూరం 1.5 కిలోమీటర్లుతో ఉన్న గ్రామం పరిధిలోని సర్వే నంబర్లతో కూడిన నివేదికతో జీపీ ఏర్పాటుకు అధికారులు కలెక్టరు ప్రతిపాదనలు పంపించారు. అలాగే రుద్రారం గ్రామ పంచాయతీ పరిధిలోని పాత రుద్రారం గ్రామ పంచాయతీ ఏర్పాటుకు 07 వార్డులు, 340 జనాభా, రుద్రారం నుంచి పాత రుద్రాతాన్ని దూరం 8.2 కిలోమీటర్లు విస్తీర్ణంతో నివేదకను సమర్పించారు. ప్రస్తుతం ఉమ్మడి మల్లారం గ్రామ పంచాయతీలో 2,574 జనాభా, ఉమ్మడి రుద్రారంలో 3070మంది జనాభా ఉన్నారు. మండలంలో ఇప్పటికే 15 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ప్రస్తుతం మరో రెండు జీపిల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి గెజిట్ వెలువడితే 17 గ్రామపంచాయతీలు కానున్నాయి.

ఎన్నికల నిర్వహణకు కసరత్తు...

పంచాయతీ పాలకవర్గాల గడువు గత ఏడాది ఫిబ్రవరి 1తో ముగిసింది. గ్రామాల్లో ప్రత్యేకాధి కారుల పాలన కొనసాగతోంది. కొత్త సర్పంచుల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. మాస్టర్ ట్రైనర్లు, ఎంపీఓ, పంచాయతీ కార్యాదర్సులకు ఎన్నికల విధి, విధానాలు ఓటర్ జాబితాల రూపకల్పన వార్డుల విభజన తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఇప్పటికే పోలింగ్ స్టేషన్లలో ఓటర్ తుది జాబితాను ప్రదర్శించారు. కొత్త జీపిల ఏర్పాటుకు గెజిట్ విడుదలైతే వాటికి సైతం ఎన్నికలు నిర్వహిస్తారా లేదా అనేది ప్రభుత్వం తీసుకునే నిర?యంపై ఆధారపడి ఉంది.



ప్రతిపాదనలు పంపించాం : ఎంపీడీఓ శ్యాంసుందర్

మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని దబ్బగట్టు, రుద్రారం గ్రామ పంచాయతీ పరిధిలోని పాత రుద్రారం గ్రామాలు నూతన జీపీల ఏర్పాటుకు కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపించాం. తదుపరి కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారు.

కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలు అర్ధరహితం



తాడిచెర్ల మాజీ ఎంపీటీసీ రావుల కల్పనమొగిలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్‌పై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అర్ధరహితంగా ఉన్నాయని తాడిచెర్ల మాజీ ఎంపీటీసీ రావుల కల్పనమొగిలి ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రమైన తాడిచెర్ల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భూ నిర్వాసితులపై పుట్ట మొసలి కన్నీరని ఆరోపించడం సరైంది కాదన్నారు. మొదటి నుంచీ నిర్వాసితుల పక్షాన ఉంటూ న్యాయం జరుగలని ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేస్తూ యాజమాన్యంతో పోరాటం చేసింది తమ నాయకుడు పుట్టనేన్నారు. తమ నాయకుడు పలుమార్లు జెన్కో సీఎండీని కలిశారని, పదేళ్ళలో నిర్వాసితుల ఎన్నో సమస్యలు పరిస్కారం చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది గడుస్తున్నా నిర్వాసితులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులకు దమ్ముంటే నిర్వాసితులకు న్యాయం చేస్తామని ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు ఆర్ని సత్యనారాయణ, రామిడి గట్టయ్య, అక్కపాక సమ్మయ్య, మంథని సమ్మయ్య, జంజేర్ల మహేందర్, జంజేర్ల సారేంగు, చాట్లపెల్లి శ్రీనివాస్, బండి సమ్మయ్య పాల్గొన్నారు.



దేవాలయానికి బీరువా వితరణ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయానికి అభివృద్ధిలో భాగంగా శుక్రవారం విశ్వభారతి విద్యాసంస్థ అధినేత బందారపు యాదగిరిగౌడ్ దంపతులు రూ.10116 ఆలయ కమిటీకి అందజేశారు. అలాగే మండల కేంద్రానికి చెందిన తిప్పని సార సమ్మయ్య. దంపతులు ఆలయానికి బీరువాను అందించారు. ఆలయ అర్చకులు నరేష్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్‌గౌడ్ పాల్గొన్నారు.



మహాదేవం సేవా సదన్ ఫౌండేషన్ వితరణ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని సూరారం జిల్లా ప్రజాపరిషత్ హైస్కూల్‌కు శుక్రవారం మహాదేవం సేవా సదన్ ఫౌండేషన్ డిక్షనరీలు విరాళంగా అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు ఏం పురుషోత్తం రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి తమ సహకారాన్ని అందిస్తున్న ఫౌండేషన్ ఛైర్మెన్ పోలినేని రాజేందర్‌రావు, వైస్ ప్రసిడెంట్ కొరిపెల్లి ప్రశాంత్‌రావుకు ఉపాధ్యాయ బృందం తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ



నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ అధ్య క్షులు జెట్టి మహేందర్ తండ్రి ఇటీవల మరణించారు. వారి దశదిన కర్మలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. టేకుమట్ల మండలం రామకిష్టాపూర్(వి) గ్రామంలో _ గ్రామ పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు తండ్రి ప్రథమ వర్ధంతి సంద ర్భంగా వారిని కలిసి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సట్ల రవి, మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పోతనవెని ఐలయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి. తిరుపతి, నాయ కులు ఆది రఘు, బందేల నరేష్‌మారం లింగా రెడ్డి, ఉద్దమారి. మహేష్, పొన్నం.చేంద్రయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ పంపిణీ



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని నరసింహసాగర్ పంచాయతీ పరిధి గొందిగూడెం ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం నరససింహాసాగర్ గ్రామానికి చెందిన ఈడ్పుగంటి దేవేందర్ స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ ఉచితంగా పంపిణీ చేశాడు. పేద విద్యార్థులకు తన వంతు సహకారం అందించాలనే సంక ల్పంతో మండల విద్యాశాఖాధికారి పొదెం మేనకను సంప్రదించి సుమారు 5000 రూపాయల విలువ చేసే బ్యాగ్స్ నోట్ బుక్స్ ను విద్యార్థులకు అందిం చినట్లు దేవేందర్ తెలిపారు. మండల విద్యాశాఖాధికారి మేనక మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి వారి చదువులకు ఇతోధికంగా సహకరించడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. దేవేందర్ స్ఫూర్తితో మరింతమంది దాతలు ముందుకు వచ్చి పేద విద్యార్థులకు సహాయం అందించాలని కోరారు. అనంతరం దేవేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సూక్య గ్రామస్తులు శ్రీకాంత్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్స్ పంపిణీ



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని బంగ్లాపల్లి పాఠశాలలోని విద్యార్థులకు పూర్వ విద్యార్థి అన్నబోయిన రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యా యులు ఓరుగంటి రవీందర్ సమక్షంలో పంపిణీ చేశారు. పుట్టినరోజు వేడు కలను పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో జరుపుకున్నారు. విద్యార్థులకు భోజన వసతి సమకూర్చి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఉపా ధ్యాయులు మాట్లాడారు. తను చదువుకున్న పాఠశాలను మరచిపోకుండా గుర్తుంచుకొని ఇక్కడే జన్మదిన వేడుకలు జరుపుకోని విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కటం గూరి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు శిరీషా,శ్రీలత, యూసుబీ పాల్గొన్నారు.

చెల్పూర్ పంచాయతీ కార్యదర్శిగా ముక్కెర హేమంత్



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల లోని మేజర్ గ్రామపంచాయతీ చెల్పూర్ పంచా యతీ కార్యదర్శిగా శుక్రవారం ముక్కెర హేమంత్ బాధ్యతలు చేపట్టారు. డిసెంబర్ 31న ఇక్కడ పనిచేసిన సిహెచ్ హరిచంద్ర రెడ్డి పదవి విరమణ పొందడంతో చెల్పూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి స్థానం ఖాళీ అయింది.. దీంతో బుద్ధారం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న ముక్కెర హేమంత్‌ను చేల్పూర్ పంచాయతీ కార్యదర్శుల బదిలీ చేశారు.

ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబురాలు



ప్రజలు సుభిక్షంగా ఉండాలి
జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణ బాబు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారా యణ బాబు అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. కోర్టు మహిళా సిబ్బంది, న్యాయవాదులు రంగవల్లులతో కోర్టు ప్రాంగణాన్ని అలంకరించారు. అనంతరం విజేతలకు బహుమతులు అంద జేశారు. జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జ యరాంరెడ్డి, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, అడ్వొకేట్స్ బార్ అసోసి యేషన్ అధ్యక్షులు కే సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, న్యాయ వాదులు పగడాల ఆనందరావు, ఎన్ విష్ణువర్ధన్‌రావు, పరమేశ్వర్, సీనియర్ అ డ్వకేట్ బేగ్, మంగళంపల్లి రాజకుమార్,ఎన్. ప్రశాంత్,పరానంది సురేందర్, ఎండి రఫిక్, కే అక్షయ, జి. ప్రియాంక, మచ్చ వసంత, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ...

మహదేవపూర్ : మహదేవపూర్ మండలంలోని జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి గెలు పొందిన విద్యార్థినిలకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చంద్రపలకల ప్రసాద్ బహుమతులు అందజేశారు. అధ్యాపకులు అబ్దుల్ ఘని సమ్మయ్య, సదాశివ, సదానందం, సంధ్య, నాగలక్ష్మి, శైలజ, పోచయ్య, నాన్ టీజింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

మహదేవపూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహదేవపూర్ సాంస్క తిక విభాగం కన్వీనర్ డాక్టర్ పోరిక రాజు ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి వేడుకలు, వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ గుడాల అరుణ హాజరై పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రకటించారు. కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్, డాక్టర్ రాజు పాల్గొని సంక్రాంతి విశిష్టతను, వివేకానంద ఆదర్శాల గురించి వివరించారు. డాక్టర్ మాధవి, డాక్టర్ రజిత, కరీంబి, భాగ్యలక్ష్మి కూడా ముగ్గులు వేసి అలరించారు.డాక్టర్ శ్రీనివాస్, వేముల రమేష్, శాఖమూరి రవీందర్, రమేష్, రాజేందర్, మున్నయ్య, పరశు రాములు, అధ్యాపకేత బ ందం వెంకటయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



జెడ్పీ ఉన్నత పాఠశాలలో

గణపురం : తెలుగు సంస్క తి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండగని గణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేసు సతీష్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూలం కుమారస్వామి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థులు పాఠశాల ఆవరణలో రంగవల్లులు వేసి ఆకట్టుకున్నారు. అనం తరం రంగవల్లుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశా రు. ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శాకీరాబేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, హేమలత, ముస్తాఖ్, దేవేందర్, సత్యనారాయణ, సదానందం, పీడీ సరత, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు

చిట్యాల : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని నైన్పాక ప్రాథమిక పాఠశాలలో ముగ్గుల పోటీలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాము కుంట్ల తిరుపతయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థినులకు ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి స్థానిక కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఊర్మిళ పాల్గొని బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి జడ్జీలుగా వ్యవహరించిన రమేష్, రఘు విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. ఉపాధ్యాయులు సదానందం, శ్యాంసుందర్, అనిల్ గవా, యిక్రముద్దీన్ హసీనా,రాజేష్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



చెల్పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో...

గణపురం : మండలంలోని చేల్పూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం భోగి పండుగ సంక్రాంతి సంబరాలను ముందస్తుగా జరుపుకున్నారు. మన సంస్కృతిలో భాగంగా సంక్రాంతి భోగి పండుగ ప్రాశస్త్యం ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థుల చేత భోగిమంటలు సంక్రాంతి ముగ్గుల పోటీ, పతంగుల పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు అశోక్ ఉపాధ్యా యులు జ్యోతి, సత్యనారాయణ పాల్గొన్నారు.

పెద్దతూండ్ల హైస్కూల్‌లో...



మల్హర్‌రావు : మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠ శాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వ హించారు. గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు ప్రాధా నోపాధ్యాయులు బి.తిరుపతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బిట్స్ స్కూల్‌లో సంక్రాంతి సంబురాలు

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ స్కూల్ యాజమాన్యం వారు శుక్రవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో భాగంగా స్కూల్ లో ముగ్గుల పోటీలు,సాంస్క తిక కార్యక్రమాలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎంతో కష్టపడి ముగ్గులు పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు పిల్లలు ముగ్గుల పోటీలు,ఆటలు,పాటలు అన్నీ కార్యక్రమాల్లో ముందు ఉండాలని వాటితో పాటు చదువులో కూడా రాణించి పాఠశాలకు,తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అలాగే పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నవోదయ పరీక్షల్లో మంచి మార్కులు వచ్చిన విద్యార్థులను అభినందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.సైన్స్ ఫెయిర్ లో గాని,గేమ్స్ లో గాని అన్ని రంగాల్లో ముందు ఉంటున్న బిట్స్ స్కూల్ యాజమాన్యానికి అభినందించారు రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న పాఠశాలలో మంత్రి సీతక్క నీ కూడా తీసుకువచ్చేలా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా, పిఎసిఎస్ చైర్మన్ చిక్కుల రాములు, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్, ఎస్సీ సెల్ ములుగు మండల అధ్యక్షుడు మట్టేవాడ తిరుపతి నాయకులు పాల్గొన్నారు.



ముందస్తు సంక్రాంతి సంబరాలు

మంగపేట : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, శ్రీ వైష్ణవి పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. శ్రీ వైష్ణవి పాఠశాల విద్యార్థులు ధరించిన హరిదాసు గంగిరెద్దుల వేషధారణలు పలువురిని ఆకర్షించాయి. మంగపేట జెడ్పీహెచ్ఎస్‌లో భారీస్థాయిలో భోగి మంటలు వేశారు. రంగవల్లులతో పాఠశాల ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. ప్రధానోపాధ్యాయులు మేనక శ్రీవైష్ణవి, రాజేశ్వర రావు మాట్లాడుతూ భావితరాలకు తెలుగు సంస్కృతీసాంప్రదాయాలు తెలియజేయడానికి పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులు కోమరగిరి సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.



రేషన్ డీలర్ల సంఘం పరామర్శ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని గుడిపాడ్ బంగ్లాపల్లె రేషన్ డీలర్ గంగాధర్ లావణ్య మాతృమూర్తి మల్లమ్మ ఇటీవల మరణించింది. శుక్రవారం బాధిత కుటుం బాన్ని జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షప్రధాన కార్యదర్శి ఎల్లస్వామి గౌడ్, నిమ్మల భద్రయ్య ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు పరామర్శించారు. వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుదిమల్ల కిషన్, సహాయ కార్యదర్శి బొచ్చు లక్ష్మి, కోశాధికారి గడ్డం రాజేం దర్ ముఖ్య సలహాదారులు పెండ్లి సునీత రామిరెడ్డి కార్యవర్గ సభ్యులు గం గరవేణి రవీందర్, ఇంజం పెల్లి స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి ప్రత్యేక పూజలు






నవతెలంగాణ-మహదేవపూర్

ముక్కోటి ఏకాదశి సందర్భంగా సందర్శకులు తెల్లవారుజామున గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ కాళేశ్వరం దేవాలయంలో ఉత్తర ద్వారా ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. రాష్ట్ర దేవదయ కమిషనర్ శ్రీధర్ దంపతులు జిల్లా అధికారులు మండలస్థాయి అధికారులు ప్రత్యేక దర్శనాలు చేసుకున్నారు. వారికి దేవస్థానం ఈవో మారుతి స్వాగతం పలికారు. దర్శనానంతరం పట్టు వస్త్రాలు అందజేశారు. మహదేవపూర్ శివాలయం మండలగిరి వెంకటేశ్వర స్వామి ఆలయం సూరారం చెన్నకేశవ ఆలయం, అంబటిపల్లి అమరేశ్వరాలయం అన్ని గ్రామాలలో ఆలయాల్లో ప్రత్యేక దర్శనం చేసుకున్నారు.

నాపాక ఆలయంలో



టేకుమట్ల : చిట్యాల మండలం నైన్‌పాక లోని నాపాక సర్వతోభద్ర దేవాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. భక్తులు పెద్ద ఎత్తున హాజరై పూజలు నిర్వహించారు. టేకుమట్ల మండలం బూర్నపల్లి గ్రామానికి చెం దిన విశ్వహిందూ పరిషత్ నాయకులు నేరెళ్ళ రామకృష్ణగౌడ్ పాల్గొని మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఏకశిలా దేవాలయం అయిన నా పాక ఆలయ విశిష్టత గురించి వివరించారు. ఆలయాన్ని తొలి శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి వెలుగులోకి తీసుకొచ్చి అభివృద్ధి చేశారని అన్నారు. ఆల యాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై ఉందన్నారు. ప్రసిద్ధి గాంచిన దేవాలయాన్ని నిర్లక్ష్యంగా వదిలేయడం బాధాకరమ న్నారు. ఆలయాన్ని ప్రపంచ నలుమూలల గుర్తించేలా ప్రభుత్వం చొరవ తీసుకో వాలని అన్నారు. టేకుమట్ల శివ రామాంజనేయ స్వామి ఆలయ అర్చకులు ఉన్నల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కోటగుళ్ళ కు... ముక్కోటి శోభ...

గణపురం : కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళకు ముక్కోటి ఏకాదశి శోభ సంతరించుకుంది. శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి నందీశ్వరుని పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. హైదరాబాద్‌కు చెందిన వి సుధా కనకదుర్గ వరప్రసాద్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలను బహుకరించారు. అనంతరం అర్చకులు నాగరాజు తీర్థప్రసాదాలను అందజేశారు.

శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో



గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దొడ్డిపాటి లావణ్య చంద్రశేఖర్ ఆలయానికి గోడ గడియారం బహుకరించారు పూజానంతరం భక్తులకు అర్చకులు ముసునూరి నరేష్ తీర్థ ప్రసాదాలు ఇచ్చారు. ఆలయ కమిటీఅధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన గౌడ్, వడ్లకొండ నారాయణగౌడ్ బూర రాజగోపాల్‌గౌడ్, మాదాసు అర్జున్ మాదాసు మొగిలి, స్వామి, శ్రీనివాస్‌గౌడ్, భద్రయ్య, శంకర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



నవతెలంగాణ 7
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం జనవరి 11, 2025

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్-2025 క్యాలెండర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి తిరుపతి ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం యూటీఎఫ్ ముందుండు పోరాటం చేస్తోందని యూటీఎఫ్ నాయకులు అన్నారు. యుటిఎఫ్ బాధ్యులు సిహెచ్ శర్మ, యాకూబ్ పాషా, సవిత, రమేష్, రవీందర్, ఉపాధ్యాయులు మానస, మహేందర్, సరిత, శివకృష్ణ, ఓఎస్ సందీప్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మొక్కులు

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని నైన్‌పాక గ్రామంలో శ్రీ సర్వతోభద్ర నాపాక లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. అతి పురాతనమైన నైన్‌పాక దేవాలయం అని అన్నారు. వారివెంట మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ యాదవ్, మండల అధ్యక్షులు అల్లం రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు కట్టెకొల్ల రాజు నాయకులు బీరువాల రాంరెడ్డి, తొట్ల ఐలయ్య, నందికొండ రాఘవరెడ్డి కస్పాద సమ్మయ్య, నక్క రాజు, నుక రాజు మండ, గోపి ఎల్లవెన ప్రభాకర్ పాకాల రమేష్, దొంతుల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్ తక్షణమే తొలగించాలి

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె సతీష్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు కారల్ మార్క్స్ కాలనీలో ఉన్న సెల్ టవర్‌ను తక్షణమే తొలగించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజు సతీష్ కుమార్ అన్నారు. 25 వ వార్డు కారల్ మార్క్స్ కాలనీలో ఉన్న పలు సంస్థలతో కూడిన వినతి పత్రాన్ని కాలనీ ప్రజలతో కలిసి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి సునీల్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ... 25వ వార్డు కారల్ మార్క్స్‌కాలనీలో ఉన్న సెల్ టవర్ వలన ప్రజలు అనేక అనారోగ్యాల పాలవుతున్నారని, సెల్ టవర్ నుండి వచ్చే రేడియేషన్ వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రెన్యువల్ కు పర్మిషన్ ఇవ్వడం జరుగుతుందని, వెంటనే సెల్ టవర్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే కాలనీలో అంతర్గత సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల జోసెఫ్, సిపిఐ 25వ వార్డు శాఖ సహాయ కార్యదర్శి యాకూబ్ పాషా, రాజేందర్, పల్లెల రజిత, పెద్దమామల సంధ్య,నాగచందన, తో పాటు 25వ వార్డుశాఖ సభ్యులు పాల్గొన్నారు.

'మాదిగల సత్తా చాటాలి'

నవతెలంగాణ-గణపురం

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తానని మాట తప్పినందుకు మాదిగల సత్తా చాటాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు.ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం గణపురం మండల కేంద్రంలో డప్పు చప్పులతో ర్యాలీ చేశారు. లక్ష డప్పులు వెయ్యి గొంతుక ల బహిరంగ సభ ఫిబ్రవరి 7న బహిరంగ సభ నిర్వహించుటలో భాగంగా డప్పు కళాకారుల రథయాత్ర గణపురం చేరుకుంది. ఈ యాత్రకు గణపురం మండలం ఇన్చార్జి బొల్లి బాబు ఘనంగా స్వాగతం పలికారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్, ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతిని సన్మానించారు. డప్పు కళాకారుల జిల్లా అధ్యక్షులు ఒనపాకల కుమార్, పులిపాక ప్రతాప్ బీజేపీ నాయకులు మంద మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిఐ జిల్లా కమిటీ సభ్యుడిగా ముక్కర వెంకటస్వామి నియామకం

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహముత్తారం

మహ ముత్తారం మండలంలోని కొర్లకుంట గ్రామానికి చెందిన మొక్కర వెంకటస్వామి భూపాలపల్లి జిల్లా యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ(యుఎఫ్) భూపాలపల్లి జిల్లా, కమిటీ సభ్యుడిగా నియమించినట్లుగా ఆర్టిఐ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, కాటారం సబ్ డివిజన్ కన్వీనర్,చింతల కుమార్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2020లో సమాచార హక్కు చట్టం ఉద్యమకారుడుగా మండల కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించి ప్రభుత్వ అధికారులలో ప్రశ్నించే గొంతుకై వెంకట స్వామి పని చేశారన్నారు. సమాచార హక్కు చట్టం అర్జీల పెట్టి అవినీతి తావు లేకుండా పేదలకు న్యాయం జరిగేలా కృషి చేశాడన్నారు. ఎన్నికైన వెంకటస్వామి మాట్లాడుతూ.. అవినీతి అక్రమాలు తావు లేకుండా అవినీతి పాలనకు అడ్డుకట్ట వేసేందుకు సమాచార హక్కు చట్టం ఆయుధంగా పనిచేస్తుందని అన్నారు. తనను ఎన్నిక చేసినందుకు జిల్లా అధ్యక్షులకు, జిల్లా కమిటీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి విద్యార్థికి అపార్ ఐడి నమోదు చేయాలి

సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి అర్షం రాజు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రతి విద్యార్థికి అపార్ ఐడీని నమోదు చేయాలని సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి అర్షం రాజు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాళ్లగడ్డ ఆకులవారిఘణపురం బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఐటీడీఏ ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ పోచం ఆధ్వర్యంలో ఒక్క రోజు ఒరిబేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. సెక్టోరియల్ అధికారి రాజు మాట్లాడుతూ జాతీయ నూతన విద్యా విధానం 2020 సిఫారసుల మేరకు వన్ నేషన్ - వన్ స్టూడెంట్ ఐడి అనే ఉద్దేశంతో ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ(అపార్) అనే 12 అంకెల గుర్తింపు సంఖ్యను ఇచ్చే ప్రక్రియను 2023లో ప్రారంభించిందన్నారు. శిశు తరగతి నుంచి ఉన్నత విద్య పూర్తయ్యే వరకు అదే నంబరు ఉంటుందన్నారు. ఈ గుర్తింపు సంఖ్య ను ట్రాక్ చేయడం ద్వారా విద్యార్థుల డ్రాప్ ఔట్ రేట్ తగ్గించడం, ఒక పాఠశాల నుంచి మరో పాఠశాలకు, ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి వెళ్లినా అతని అభ్యసన సామర్థ్యాలను ఈ అపార్ ఐడీతో గుర్తించవచ్చు అన్నారు. శిశు నుంచి 12వ తరగతి అందరి విద్యార్థులకు అపార్ ఐడీ నమోదు చేసేలా ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ చొరవ చూపాలన్నారు. ఆయా పాఠశాలల యజమాన్యం అపార్ ఐడీని విద్యార్థులకు నమోదు చేయించాలన్నారు. కార్యక్రమంలో ఏటీడీఓ క్షేత్రయ్య, ఏసీఎంఓ రవీందర్, జీసీడీఓ సుగుణ, డీఈఓ కార్యాలయ సిబ్బంది హెచ్ఎంలు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

మేడారంలో మ్యూజియంను సందర్శన

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని సమ్మక్క సారలమ్మ ఆదివాసీ మ్యూజియం ను శుక్రవారం స్పార్క్స్ హైస్కూల్ బోర్లగూడెం విద్యార్థులు సమ్మక్క సారలమ్మ ఆదివాసీ మ్యూజియం సందర్శించారు. అసిస్టెంట్ మ్యూజియం క్యూరేటర్ కుర్సం రవి మ్యూజియం వస్తువుల గురించి వివరించారు. ఆదివాసీ వస్తువుల గురించి, వారి జీవన ప్రమాణాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అంగరంగ వైభవంగా..

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భగా శ్రీసీతారాములను ఉత్తర ద్వారం ద్వారా భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వర్‌రావుశర్మ పూజా కార్యక్రమాలను నిర్వహించి ఉత్తర ద్వారాన్ని తెరిచారు. అనంతరం వేదపండితుడు మణికంఠ శర్మ ప్రత్యేక పూజలు, అర్చనలను జరిపించారు. అర్చకులు రాదాకృష్ణశర్మ తీర్థప్రసాదాల వితరణ చేపట్టారు. చుట్టూ పక్కల గ్రామాల నుంచి ఆలయానికి ప్రజలు అధిక సంఖ్యలో చేరుకొని పూజలు చేశారు.

మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో రామకోటి మహోత్సవాన్ని యల్లాప్రగడ సూర్యనారాయణశర్మ చేపట్టారు. సంగిరి శారద పీఠం నుంచి వచ్చిన కోటి రామనామ పత్రులను భక్తులకు అందజేశారు. రామకోటి రాసిన పత్రులను తిరిగి అర్చకులకు అందజేశారు. వాటిని శారద శక్తిపీఠానికి చేరవేయడం జరుగుతుందన్నారు.

కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాటం : కేజీకేఎస్

నవతెలంగాణ - ములుగు



కల్లుగీత కార్మికుల హక్కులకోసం రాజకీయాలకు అతీతంగా కల్లు గీత కార్మిక సంఘం పోరాటం చేస్తుందని అడిషనల్ ఎస్పి ఏఆర్ సదానందం గౌడ్ అన్నారు. ములుగు బీసీ సంక్షేమశాఖ కార్యాలయంలో శుక్రవారం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ మాట్లాడుతూ.. కల్లు గీత కార్మిక సంఘం గత 67 సంవత్సరాలనుండి కల్లు గీత కార్మికుల హక్కుల కోసం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రతి గీత కార్మికునికి టూ వీలర్ బైక్ ఇవ్వాలని యాభై సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి వృత్తి పింఛన్ ఇవ్వాలని అన్నారు. ఏజెన్సీ లో అనాదిగా వృత్తి చేస్తున్నా సొసైటీలను పునరుద్ధరణ చేయాలన్నారు. జిల్లా కేంద్రం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కేంద్రం లో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రవీందర్ రెడ్డి, ఎక్స్ ఐజ్ సీఐ సుదీర్ కుమార్, ఎస్సై రామక ష? గౌడ్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య గౌడ్,బీసీ అధికారి పొన్నం మానసగౌడ్, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కక్కెర్ల అశోక్ గౌడ్, గడ్డం శ్రీధర్‌గౌడ్, రంగు సత్యనారాయణ గౌడ్,మోడెం రమేష్ గౌడ్, 35 మందిగౌడ ప్రతినిధులు పాల్గొన్నారు.

యూత్ డిక్లరేషన్ హామీలు అమలు చేయాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ - ములుగు



ఎన్నికల సందర్భంగా నిరుద్యోగ యువతకు హామీ ఇచ్చిన యూత్ డిక్లరేషన్‌ను అమలు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ అన్నారు. స్థానిక కలెక్టరేట్ ఏఓ అల్లం రాజ్ కుమార్‌కు శుక్రవారం వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినా ఇంతవరకు యూత్ డిక్లరేషన్ ఊసే లేదన్నారు. యూత్ కమిషన్ ఏర్పాటు చేస్తామని ఏటా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, నిరుద్యోగ భృతి రూ.4000 ఇస్తామని జాబ్ కాలెండర్ వేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని అన్నారు. పదవి విరమణ పొందే ఉద్యోగుల వయసు పెంపు ప్రతిపాదనలను రూపొందిస్తుందని, దానివల్ల నిరుద్యోగ యువతకు అన్యాయం జరుగుతుందని అన్నారు. పదవి విరమణ వయసు పెంపు ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలన్నారు. ఆయా ఖాళీలను ఉద్యోగాల భర్తీ కి నోటి ఫికేషన్ ఇచ్చే వెంటనే నిరుద్యోగుల అందరికీ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కలువల రవీందర్, జిల్లా నాయకులు సద్దాం హుస్సేన్ చంటి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఎస్సై ల బదిలీలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నలుగురు ఎస్సైలు బదిలీ చేస్తూ జిల్లా కిరణ్ ఖరే శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. భూపాల పల్లి జిల్లాలోని పలిమెల పోలీస్ స్టేషన్ ఎస్సై తమాషా రెడ్డిని కాళేశ్వరం పీఎస్‌కు, సీసీఎస్ భూపాలపల్లి ఎస్సై జె రమేష్ పలిమెల పీఎస్‌కు, భూపాలపల్లి ఎస్సై సుధాకర్ టేకుమట్ల పీఎస్‌కు, సీసీఎస్ ఎస్సై సాంబమూర్తి భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు.

గిరిజన హక్కుల సాధన కోసం మంత్రి సీతక్క పోరాటం

కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు సవేందర్

నవతెలంగాణ-మల్హర్‌రావు



గిరిజన, ఆదివాసీల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ, పంచాయతీ శాఖ మంత్రి సీతక్క పోరాటం చేస్తున్నట్లుగా అఖిల భారత గిరిజన, ఆదివాసీ కాంగ్రెస్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్,, పోరిక సమ్మయ్య నాయక్, భూపాలపల్లి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు సవేందర్ తెలిపారు. నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్ హిల్కాలనీలో వారం రోజుల పాటు జరుగుతున్న శిక్షణ తరగతులకు హాజరై మాట్లాడారు. జల్, జంగల్, జమీన్ అనే నినాదానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ఈ నినాదంపై రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. గిరిజనులు, ఆదివాసీల అండతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వారి హక్కులను కాలరాసేలా పనిచేస్తోందని విమర్శించారు. కొన్ని పార్టీలు కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజల్లో వైషమ్యాలను పెంచి పబ్బం గడుపుకుంటున్నాయని ఆరోపించారు. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ నూ కేంద్రంలో అధికారంలోకి తీసుకొ రావడానికి, రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడానికి అందరూ కలిసిరావాలని సీతక్క పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లకావత్ సవేందర్‌తో పాటు వివిధ జిల్లాల ఆదివాసీ గిరిజన నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

8

మహబూబాబాద్

శనివారం జనవరి 11, 2025 www.navatelangana.com

విద్యార్థులు 10/10 గ్రేడ్ సాధించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



పదవతరగతి ఫలితాలలో 10/10 గ్రేడ్ సాధించడానికి విద్యార్థులు కృషి చేయాలని మహబూబాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో పదవ తరగతి పిల్లల కోసం స్టడీ మెటీరియల్‌ని లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మహబూబాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి పంపిణీ చేసి మాట్లాడారు. ఈ మెటీరియల్‌ను ఉపయోగించుకుని అత్యుత్తమ ర్యాంకులతో 10/10 గ్రేడ్ సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ రామసహాయం వెంకట్‌రెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి చాడ అశోక్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, భవిరిశెట్టి రాజేశ్వర్‌రావు, స్కూల్ హెడ్‌మాస్టర్ ఆరుద్ర వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు గిరిజ, శ్రీవాణిలు పాల్గొన్నారు.

వరంగల్

ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ముగ్గులు వేసి రంగవల్లులతో ఎంతో ఘనంగా నిర్వహించారు. పాడి పంటలు ఇంటికి వచ్చి రైతులు సంతోషాలతో కుటుంబ సమేతంగా జరుపుకునే పండగ సంక్రాంతి అని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ, సుఖసంతోషాలతో ఉండి ఆయురారోగ్యాలు కలగాలని విద్యార్థులను ఉపాధ్యాయులు దీవించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శోభారాణి, రాంబాబు, బద్రీనాథ్, గోవర్ధన్, మౌనిక, ఎంఆర్‌సీ సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో.. ముందస్తు సంక్రాంతి సంబరాలు.

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలం లోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా రకరకాల రంగవల్లులు వేశారు. పతంగులను సొంతంగా తయారు చేసుకుని ఎగురవేశారు. సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను గురించి ఉపాధ్యాయులు పిల్లలకు వివరించారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం తేజావత్ జయ, ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, బాలాజీ రావు, సీహెచ్.మాధవి, ఉదయ్ కుమార్, మొగిలి, సుందర్, కె.మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, రమాదేవి, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ ఇందిరలు పాల్గొన్నారు.

పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. రంగు రంగుల ముగ్గులు అలంకరించి పండుగ వాతావరణం సంతరించుకునేలా విద్యార్థులు సంక్రాంతి ముగ్గులను వేసి ఆనందాన్ని పంచుకున్నారు. భోగి సంక్రాంతి పర్వదినాల ప్రత్యేకతలను వివరిస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.బ్యులా బియ్యాట్రిస్, డి.రాజకుకుమారి, ఎం.అనిత, ఎండి రహీం, టి.శ్రీనివాస్, జి.సురేష్, జి.సుమన్, సర్వర్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

నేడు సిద్ధార్థలో ముగ్గుల పోటీలు

సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ గోపాల్ రెడ్డి

నవతెలంగాణ - చెన్నారావుపేట

మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్‌లో సంక్రాంతి పండుగ సందర్భంగా నేడు మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరుగుతుందని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో నిర్వహించే ఈముగ్గుల పోటీలో పాల్గొనే మహిళలకు మొదటి బహుమతి రూ.3016. రెండవ బహుమతి రూ.2016.. మూడవ బహుమతి రూ.1016. కన్సోలేషన్ బహుమతులను ముగ్గురికి రూ.516లను అందించ బడుతాయన్నారు. .అలాగే ప్రతి ఒక్కరికి బహుమతి అందించడం జరుగుతుందని, మధ్యాహ్నం 1 గంట నుండి ముగ్గుల పోటీలను ప్రారంభమవుతాయని తెలిపారు. ఆసక్తి గల మహిళలందరు మధ్యాహ్నం 12 గంటలకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ముగ్గులకు కావలసిన రంగులు తీసుకొని రావాలన్నారు.

ముందస్తు సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఆయా పాఠశాలల్లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని విజ్ డం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనుమాండ్ల దేవేందర్ ఆధ్వర్యం లో వేడుకలు నిర్వహించారు.అలాగే మండలం లోని రోళ్లకల్ ఆర్‌డీఎఫ్ పాఠశాలలో ప్రిన్సిపాల్ భాషబోయిన రాములు, బూరుగుమల్ల ప్రభుత్వ పాఠశాలలో హెడ్ మాస్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గంధం సంపత్‌కు నాయకుల పరామర్శ..

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కొంకపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం సంపత్ తండ్రి శుక్రవారం అనారోగ్యంతో మరణించగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యాకూబ్‌పాషా, సీనియర్ నాయకులు తక్కలపల్లి చందర్ రావు, మాజీ ఉపసర్పంచ్ రంజిత్, యూత్ నాయకులు దేవరాజ్, ఉడుతల కృష్ణ, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన మహమ్మద్ యాకూబీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను వడ్లకొండ మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం 50 కేజీల బియ్యం, ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎర్రం రమేష్, దాడి వినయ్, దాడి సాయి, శిరంశెట్టి హరికృష్ణ, పోకల రాకేష్, బైరి సాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలి

ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు మంద కుమార్

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని మహజన సోషలిస్ట్ పార్టీ జాతీయ నాయకుడు మంద కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం 18వ డివిజన్ ప్రతాప్ నగర్ అంబేద్కర్ భవన్ లో ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, ఎంఈఎఫ్, మాదిగ కళామండలి, అనుబంధ సంఘాల జిల్లా కార్యవర్గ సమావేశానికి మంద కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 7న వెయ్యి గొంతులు లక్ష డప్పులతో హైదరాబాద్‌లో నిర్వహించబోయే మహా ప్రదర్శన సన్నాహక సమావేశానికి ఈనెల 17న మందకృష్ణ మాదిగ వరంగల్‌కు రానున్నట్లు తెలిపారు. వరంగల్ జిల్లా కేంద్రంలో జనవరి 17న మాదిగల డప్పు చప్పులతో నిర్వహించబోయే మహా ప్రదర్శనను విజయవంతం చేయుటకు ప్రతి గ్రామం నుండి మాదిగ బిడ్డలు ప్రతి ఒక్కరు డప్పుతో రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌పీ నాయకులు వేల్పుల సూరన్న, బిర్రు మహేందర్, కల్లేపల్లి ప్రణయ్‌దీప్, అడుగులు విజయ్ ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ నాయకులు చాతల్ల రమేష్, పల్లె ఉదయ్, రాజు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో సంక్రాంతి రంగవల్లుల పోటీలు

నవతెలంగాణ-సంగెం

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ప్రిన్సిపాల్ కాక మాధవరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన రంగవల్లుల పోటీలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ సజనాత్మకతను ప్రదర్శిస్తూ అద్భుతమైన రంగవల్లులను రూపొందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, న్యాయ నిర్ణేతగా మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి హాజరై ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రత్యేక బహుమతులను అందించారు. ఈకార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు బండి విజయనిర్మల, గ్రంథపాలకులు రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ సుధీర్ కుమార్, అధ్యాపకులు బుచ్చిరెడ్డి, అనిల్ కుమార్, పవన్ కుమార్, కుమారస్వామి, యాకసాయిలు, రాఖీ, కుమారస్వామి చిరంజీవి, మాధవి, అక్రమ్ అలీ, పద్మ రమాదేవి, సదయ్య, శివ,లక్ష్మి, సంగీత, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేసేంత వరకు పోరాటాలు

సీపీఐ(ఎం) భారీ ధర్నా..

తహసీల్దార్‌కు వినతిపత్రం

నవతెలంగాణ-మహబూబాబాద్



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేసి పేదలు, రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్ అధ్వర్యంలో ఇటీవల చేపట్టిన ఇంటింటి సర్వే లో సర్వే బృందం దష్టికి వచ్చిన పలు సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) పార్టీ అధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని కాని పూర్తి స్థాయిలో గ్యాస్, విద్యుత్ సబ్సిడీ లు, రైతులకు పూర్తిగా రుణాలు మాఫీ కాకపోవడం, క్షేత్రస్థాయిలో అమలు కాలేక పోవడంతో, ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులు అందకుండా పోతున్నాయని అందోళన వ్యక్తం చేశారు. డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ కృష్ణవేణి కి అందజేశారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బొబ్బ వెంకట్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు పెంటిక వెంకటరాములు, ఎండీ.నవాబ్, మార్కండేయ, అనేగాని శ్రీనివాస్, గాదే లక్ష్మయ్య, బోయినపల్లి వెంకన్న, ఉపేందర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

కోటి పుణ్యాలకు సాటి.. ముక్కోటి ఏకాదశి..

వ్యవసాయ మార్కెట్ చైర్మన్

హనుమండ్ల తిరుపతి రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



కోటి పుణ్యాలకు సాటి ఈముక్కోటి ఏకాదశి అని తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని బేడ(బుడగ)జంగం యువకులు శివమాలలు వేస్తున్న సందర్భంగా బేడ (బుడగ) జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం నాయకుడు పస్తం సాంబ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశినాడు ఉపవాసం ఉంటే మిగతా ఏకాదశి రోజులలన్నింటిలోనూ ఉపవాసం ఉన్నంత ఫలం దక్కుతుందని భక్తుల నమ్మకమని అన్నారు. ఈముక్కోటి ఏకాదశి విశిష్టత ఏమిటంటే శ్రీ మహావిష్ణువు తన గరుడ వాహనంపై ముక్కోటి దేవతలతో కలిసి భూలోకానికి వచ్చి దర్శనమిస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసమన్నారు. ఈకార్యక్రమంలో తొర్రూర్ మున్సిపాలిటీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, అనిల్, గౌరీ శంకర్, రామ్మూర్తి, శివ స్వాములు తుర్పాటి శివగోపాల్, పూజారి కళ్యాణి సారయ్య, గురుస్వామి టేకు సమ్మయ్య, ఎం. జంపా, టి.సాగర్, ఎస్.కృష్ణమూర్తి, నాగేష్, ఎన్.అనిల్, పి.ఉప్పయ్య, పి.హుస్సేన్, ఎ.వెంకన్న, ఎస్.జంపా, ఎస్.కిరణ్‌లు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజల అభివృద్ధే లక్ష్యం

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కాసం రంజిత్ రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

మహబూబాబాద్ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంబ్బండ జాతుల బడుగు బలహీన వర్గాల అభివృద్ధి నా లక్ష్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ తిరుపతి ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు కాసం రంజిత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మహబూబాద్ నియోజకవర్గాన్ని బంగారు నియోజక వర్గంగా మార్చేందుకు అహర్నిశలు ఈషి చేస్తున్న నాయకుడు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ నాయక్ అన్నారు. నియోజకవర్గంలో ప్రజలు ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకం ప్రతి గడపకు చేరే విధంగా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకొని ప్రజల క్షేమం కోసం నిరంతర కృషి చేస్తున్నారన్నారు. (సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యేకు నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారన్నారు.

యువజన ఉత్సవాలలో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నెల్లికుదురు



ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో నెల్లికుదురు ప్రభుత్వ కళాశాల విద్యార్థులు యువజన ఉత్సవాల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి నెల్లికుదురుకే గుర్తింపు తెచ్చిన విద్యార్థులను అభినందించినట్లు నెల్లికుదురు ఎస్సై చీరాల రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గురువారం ఉమ్మడి వరంగల్ స్థాయిలో యువజన ఉత్సవాలు జరిగాయి. ఇందులో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వాలంటీర్లు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణల నుండి బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలను అందుకున్నారు. ఉమ్మడి వరంగల్ స్థాయిలో జరిగిన యువజన ఉత్సవాలలో బహుమతులు గెలుపొందిన వాలంటీర్లను, ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్, అధ్యాపకుడు మహేందర్ ను ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ అధ్యాపక బృందం అభినందించారు. ఈకార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, కవిరాజ్, మహేందర్, నాగేశ్వర్ రావు, వెంకటేశ్వర్లు, యాకన్న, సతీష్‌బాబు, సుధాకర్, రామ్మూర్తి, సుభాష్, శ్రీనివాస్, గౌరీ శంకర్, లక్ష్మణ్, ప్రదీప్, సైదా ,తదితరులు పాల్గొన్నారు.

నాగారం మండల కేంద్రానికి సహకరించాలి

నవతెలంగాణ-నెక్కొండ

అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న నాగారం పరిసర గ్రామాలను కలుపుకొని మండల కేంద్రం చేయాలని, అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలంగాణ పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డిని తెలంగాణ ఉద్యమ నాయకుడు తెలంగాణ శ్రీనివాస్‌నాయక్ కోరారు. తెలంగాణ సామాజిక జాతీయ భావం, ఉద్యమనేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ నాగారం ఒకప్పుడు ఆర్థిక పరిపుష్టి, కాకతీయ గ్రామీణ బ్యాంకు తో జలసిరి సంపద ఉన్న గ్రామమని, నేడు అభివృద్ధి దేవుడెరుగు, నేడు నిరుద్యోగ దుర్భర, దారిద్రానికి దిగజారిందని అంతేకాకుండా మహబూబాబాద్, నర్సంపేట మధ్యలో హద్దుగా ఉందన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మండల కేంద్రం ఏర్పాటుకు సహకరించాలని కోరారు. నాగారం తో అనుబంధమున్న మాజీ ఎమ్మెల్యేపెద్ది సుదర్శన్ రెడ్డి, వేంనరేందర్ రెడ్డిలు సైతం మండల కేంద్రం ఏర్పాటు చేస్తారని తెలంగాణ శ్రీనివాస్ నాయక్, నాగారం ప్రజలు ఆశిస్తున్నారు.

బీజేపీ మండల అధ్యక్షురాలిగా కొండేటి అనిత ఎన్నిక

నవతెలంగాణ-వర్ధన్నపేట

భారతీయ జనతా పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షురాలిగా కొండేటి అనిత, జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా మైస రాములు ఎన్నికైనట్లు జిల్లా ఎన్నికల అధికారి వేముల నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్, జిల్లా పార్టీ అధ్యక్షుడు గంటా రవి, ఎడ్ల అశోక్‌రెడ్డి, ముత్తిరెడ్డి కేశవరెడ్డి, మల్లాది తిరుపతిరెడ్డి, బిజెపి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

జెన్‌ఫాక్ట్‌తో వాగ్దేవి విద్యాసంస్థల ఒప్పందం

నవతెలంగాణ-సంగెం.

బొల్లికుంటలోని వాగ్దేవి విద్యాసంస్థలు ప్రముఖ సంస్థ జెన్ ఫాక్ట్‌తో ట్రైనింగ్, ప్లేసెమెంట్స్‌కి సంబంధించిన అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఎంబీఏ విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్, ఫైనాన్స్, అకౌంట్స్ విభాగాల్లో నైపుణ్యం శిక్షణ ఇచ్చి జెన్‌ఫాక్ట్ కంపెనీలో పలు విభాగాల్లో ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ఈఒప్పందం జరిగింది. ఈకార్యక్రమంలో జెన్‌ఫాక్ట్ వరంగల్ ప్రతినిధులు విగ్నేష్, మంజుల, వాగ్దేవి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రకాష్, డాక్టర్ ముస్తక్ అహ్మద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుపతి, డీన్ శశిధర్, హెడ్ భాస్కర్‌రావు, బర్కత్ జీవని, అధ్యాపకులు ముక్తీశ్వర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వెదజల్లే విత్తనాల ద్వారా అధిక దిగుబడి

నవతెలంగాణ-గార్ల:

జాతీయ ఆహార భద్రతా పథకంలో భాగంగా రైతులకు వరి విత్తనాలు ఆర్ఎన్.ఆర్ 15048, కెఎన్ఎం 1638 రకాలు రాయితీ పై రైతులకు క్లస్టర్ డెమో లో భాగంగా ఇవ్వడం జరిగిందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి కావటి రామారావు కోరారు. మండలం లోని పుల్లూరు గ్రామంలో జాతీయ ఆహార భద్రతా పథకం కింద వరి పంట నేరుగా విత్తనాలు వేదజల్లే పద్ధతి క్లస్టర్ డెమో ను శుక్రవారం వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు.

ఎమ్మెల్యే మురళీనాయక్ మంత్రి పదవీ ఇవ్వాలి

వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి

నవతెలంగాణ-నెల్లికుదురు

మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ కు మంత్రివర్గంలో చోటు కల్పించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాదాద్రి కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దీనికి ఎమ్మెల్యే, ఎంపీలు మంత్రులు ప్రభుత్వ సలహాదారులు ముఖ్యమంత్రి వద్ద తీసుకెళ్లి మానియోజకవర్గానికి న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు.

ఉపాధ్యాయులకు సర్వీస్ బుక్స్ అందజేత..

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

వృత్తి నిబద్ధతతో పనిచేయండి.విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దండి అని తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు కోట కనకయ్య అన్నారు.శుక్రవారం తాళ్ల పూస పెల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల్లో నూతనంగా విధులలో చేరిన ఐదుగురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు శుక్రవారం కాంప్లెక్స్ తరఫున ఆహ్వానం పలుకుతూ వారికి సర్వీస్ బుక్కులు అందజేశారు. ఈకార్య క్రమంలో బత్తుల శ్రీధర్, ప్రమీల, వెంకన్న, గోపికృష్ణ, శ్రీనివాస్, సీఆర్‌పీ నేరెళ్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామక ఉత్తర్వులు వెంటనే విడుదల చేయాలి.

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్

నవతెలంగాణ -కురవి

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కురవి మండల కార్యకర్తల సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోదుగులగూడెం లో శుక్రవారం మండల శాఖ అధ్యక్షులు గుండ్ల. విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి. రమేష్ మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదించిన కారుణ్య నియామకాలకు సంబంధించిన ఉత్తర్వులు వెంటనే విడుదల చేసి 588 మంది ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. . ఇటీవల కులగణన చేపట్టిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలన్నారు. బడుగు బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు వారి బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీహెచ్.శ్రీనివాస్, జి.వెంకన్న, తోట శ్రీరాములు, కేఎస్ఎస్ లత వి.ఇందిర, భాగ్యలక్ష్మి, విష్ణు, దార్ల సునీల్, పి.సరిత, టి.కావ్య, లక్ష్మా తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబాలో ప్రతిభా పాటవ పోటీలు.

నవతెలంగాణ-సంగెం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంగెం బ్రాంచ్ ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ విద్యాలయంలో రాజ్య భాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హిందీ దివస్ మీద ప్రతిభాపాటవ పోటీలను నిర్వహించారు. విశ్వహిందీ పరిషత్ ద్వారా భారతదేశంలో హిందీ భాషను రాజ్య భాషగా అభివృద్ధి పరుచుటలో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం కస్తూరిబా గాంధీ పాఠశాలలో పోటీలు నిర్వహించారు. పాఠశాలలో పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశ్నాపత్రాలు, సమాధాన పత్రాలు బ్యాంకు సిబ్బంది అందజేశారు. విజేతలకు ప్రోత్సాహక బహుమతులను యూనియన్ బ్యాంక్ తరఫున త్వరలో అందజేస్తామని మేనేజర్ అనిల్ ప్రకటించారు. ఈకార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ అనిల్, భాషాభివృద్ధి అధికారి రాజీవ్, కేజీబీవీ ప్రిన్సిపల్ నీలిమ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీవరద వెంకటేశ్వర దేవస్థానంలో..ఘనంగా ముక్కోటి ఏకాదశి

నవతెలంగాణ-వరంగల్



సెకండ్ డాక్టర్స్ కాలనీ శ్రీవరద వెంకటేశ్వర ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీరామచంద్రశేఖర్, చైర్మన్ సురేష్‌కుమార్ కిషన్‌రావు. సంతోష్‌కుమార్, సోమ నాథం, కాశెట్టి వేణు, భక్తులు పాల్గొన్నారు.

ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

నవతెలంగాణ- మరిపెడ

ఉచిత గర్భకోశ వ్యాధులకు చికిత్స శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పశు వైద్య అధికారి డాక్టర్ హెచ్.మనోహర్ కృష్ణ కుమార్ అన్నారు. శుక్రవారం మరిపెడ మండలంలో ఎడ్జర్ల, నిలికుర్తి గ్రామాలలో పశువులకు చికిత్స శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోహర్ కృష్ణ కుమార్ మాట్లాడుతూ గోపాల మిత్ర సెంటర్‌లో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎల్ఎస్ఏ సోమనాథ్, ఎల్లంపేట, తొర్రూర్ ఏరియా గోపాలమిత్ర సూపర్‌వైజర్ ఎం.అనిల్, గోపాల మిత్రులు జి.లక్షాధికారి, ఎం.శ్యామ్, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

యూత్ ఫెస్టివల్‌లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-తొర్రూరు

కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో తాజాగా హనుమకొండలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన యూత్ ఫెస్ట్ కార్యక్రమంలో తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సాంస్కృతిక పోటీలు, ముగ్గుల పోటీలు, క్విజ్, పేపర్ ప్రజెంటేషన్ తదితర పోటీల్లో తొర్రూరు విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. రంగోలి పోటీలో దీక్షిత ప్రథమ బహుమతి, నృత్య ప్రదర్శనలో అమ్ములు ప్రత్యేక బహుమతి సాధించింది. వాలంటీర్‌గా సేవలందించిన లావణ్యను నిర్వాహకులు అభినందించి బహుమతులు అందజేశారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను ప్రిన్సిపాల్ అరుణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ, అధ్యాపకులు అభినందించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు సువర్ణ, ఉప్పలయ్య, అన్నపూర్ణ, మల్లయ్య నరసయ్య , అనిత, శివరామకృష్ణ , రామ్ బ్రహ్మచారి, రాజేష్ , రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ- మరిపెడ



మరిపెడ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో ముందస్తుగా తెలుగు వారి పెద్ద పండుగ అయిన సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యార్థినివిద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాఠశాల ఆటస్థలంలో గాలిపటాల పోటీలు నిర్వహించారు. తదుపరి గాలిపటాల ఎగరవేతలో ప్రథమ బహుమతి రాకేష్, ద్వితీయ బహుమతి ఆఫ్రిద్, తృతీయ బహుమతి రెహమాన్ అలాగే ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి అనూష శరణ్య, ద్వితీయ బహుమతి సాయి ప్రసన్న మానస, ఆఫ్రీన్ నందినిలకు తృతీయ బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థినీ విద్యార్థులు రకరకాల పూలతో, గొబ్బెమ్మలతో, పలు రకాల రంగులతో రంగవల్లులు వేశారు. తదుపరి భోగి మంటలు వేశారు. ఈకార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయులు జనార్దనాచారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసా దరావు, సారయ్య, జహేదా బేగం, సురేష్, బాబురావు, అనిత, రాజకుమారి, మంజుశ్రీ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కన్నె స్వాముల శబరి యాత్ర

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రంస్టేషన్‌కు చెందిన చింత నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని 118 మంది అయ్యప్ప దీక్ష చేపట్టిన కన్నెస్వాములు, 13 మంది గురు స్వాములను శబరియాత్ర కు శుక్రవారం తరలివెళ్లారు. కేసముద్రం శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో పలువురు అయ్యప్ప స్వాములకు ఇరుముడి ధరింపజేసి శబరిమలకు బయలుదేరారు. రాష్ట్రంలోనే తొలిసారిగా కేసముద్రం ప్రాంతం నుండి 118 మందిని శబరిమల యాత్రకు వెళ్లడం విశేషం. ఈకార్యక్రమంలో అయ్యప్ప అన్నదాన సేవా సొసైటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్థ పాఠశాలలో.. సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్ కేంద్రంలోని సిద్ధార్థ పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు సందడిగా నిర్వహించారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను తెలియజేసే విధంగా రంగవల్లులను తీర్చిదిద్దారు. బసవన్న, గంగిరెద్దులు, హరిదాసుల వేషధారణలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాలలో భోగి మంటలు వేశారు. అఈ కార్యక్రమంలో బోధన, బోధ నేతరసిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శాస్త్ర, సాంకేతిక రంగాలపై అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-తొర్రూరు

విద్యార్థులు చదువుతోపాటు శాస్త్ర సాంకేతిక రంగాలు, ఇతర పోటీ పరీక్షలపై మరింత అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బొలగాని రాములు తెలిపారు. హనుమకొండలోని వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గురువారం జరిగిన జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల తొర్రూరు విద్యార్థులు విశేషప్రతిభ కనపరిచి బహుమతులు సాధించారు. క్విజ్ పోటీలలో మణికంత, మురళీకృష్ణ సనంలు మొదటి బహుమతి సాధించారు. రంగోలి పోటీలలో కళాశాల విద్యార్థిని శైలజ, ద్వితీయ బహుమతిలు సాధించారు. ఈసందర్భంగా శుక్రవారం కళాశాలలో విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ రాములు వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో వాల్య, సుజాత, అధ్యాపక బృందం పార్వతీ, శాంతి కుమార్, రవీంద్రరెడ్డి, సునీల్, కృష్ణవేణివిద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

సీఎం రేవంత్‌రెడ్డి, వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మురళీనాయక్, ఎంపీ బలరాంనాయక్ చిత్రపటాలకు కే సముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు లు పాలాభిషేకం చేశారు. కేసముద్రం మండలానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దస నాయక్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ బండారు వెంకన్న, డీసీసీ ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కదిరే సురేందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మురళి, వేముల శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ వసంత రావు, దామరకొండ ప్రవీణ్, మాజీ ఉపసర్పంచ్ బానోతు వెంకన్న, భూలోక్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, ఎండీ.తాజోద్దీన్, రామచంద్రు, కటం రామ్‌రెడ్డి, కనుకూల రాంబాబు, కుమార్, శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, హరికృష్ణ, అరుణ్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

